నవయుగ

ఆంధ్రయువజన ఫెడరేషన్ పక్షపత్రిక

సంపుటి 2 | 1948 జూలై 5 | సంచిక 9

వేరుపురుగులులోనికి చొచ్చుకుపోతున్నాయి ఆ వేరుపురుగులుఎంత భయంకరంమైన విషపురుగులో,ఎంత సర్వనాశనకారులో 'డీప్ ఆఫ్ ది రూట్సు' నాటకంలో జేమ్సుగో ఆర్ రాడ్ గారలు ఎత్తిచూపారు అదే నాటకాన్ని రమేష్ థాపర్ నాయకత్వంక్రింద బొంబాయి ప్రజానాట్యమండలివారు వరసగా ప్రదర్శనాలు ఇచ్చారు


"మృదుమధురమైనది ఎంతో అందమైనది పుష్పం చిటారుకొమ్మన వికశిస్తుంది కాని వేళ్ళు అడుగున ఎక్కడో మాటుకడి ఉంటాయి ఒకదానినొకటి నమలుకుంటున్నట్లుగా వీటిని అటు ఇటు అంటు వేరుపురుగులను ఏరేందుకు ఎన్నాళ్ళకో ఒకసారి చూస్తాం "

జాత్యహంకారానికి నీగ్రోబలి

ఆ పురుగులే జాత్యహంకారం యితర జాతులయెడ నిరసనభావం - అసహ్యత - భయం అమెరికాలో పైపైన మిరుమిట్లు గొలిపే ప్రజాతంత్ర సభ్యత కనిపిస్తోంటే,

బొంబాయి యువకులు మనోవాంఛలకు బొంబాయి ఎమచ్యూర్ నాటకి రంగంలో ఎక్కువ స్థానం యిదివరదాకా లేదు పాత

(మిగతా 16 వ పేజీలో)



తెలంగాణా అజేయం - గెరిల్లాలతో నా అనుభవాలు

(8, 9 పేజీలు చూడండి)

కమ్యూనిస్టు వ్యతిరేకతతో జయప్రకాశ్ పల్టీలు

అఖిలభారత సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ జూన్ నెల 2, 3 వారాలలో హైద్రాబాదు సరిహద్దు ప్రాంతంలోనూ, కొన్ని ఆంధ్ర పట్టణాల లోనూ, సంచారంచేశారు. విజయవాడలో ఆయన మాట్లాడవలసిన బహిరంగసభను కృష్ణాజిల్లా కలెక్టరు నిషేధించి మద్రాసు 'ప్రజాశాంతి రక్షణ' చట్టాన్ని 'రుచి' చూపించాడు. జయప్రకాశ్ తన పర్యటనలో (1) హైద్రాబాదుయెడల తన పార్టీవైఖరి (2) కాంగ్రెసులోనుంచి తానెందుకు బయటికి వచ్చిందీ (3) కమ్యూనిస్టులకూ తమకూ భేదాభిప్రాయాలూ—ఈ విషయాలపై ప్రధానంగా కేంద్రీకరించాడు. ఆయన ఉపన్యాసాలు విన్న వారికీ, వారి ఆచరణ చూస్తున్న వారికీ చాలా సందేహాలు కలగటం సహజం. ముఖ్యంగా కాంగ్రెస్ప్రభుత్వంపై జయప్రకాశ్ చేసిన తీవ్రవిమర్శ, హైద్రాబాదు సమస్యయెడల తమ విధానంలో మార్పు చాలామందికి 'ఇది ఎలక్షన్ ప్రచారానికి నాంది' కాదుగదా! అనే అనుమానం కలిగించింది.

హైద్రాబాద్ సంస్థానంలో మధ్య యుగాల బానిసపద్ధతులు, దారుణ నిర్బంధ విధానం అమలులో ఉండేవి. వీటికి వ్యతిరేకంగా అక్కడి ప్రజలు కొన్ని సంవత్సరాలుగా ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీల నాయకత్వాన పోరాడుతున్నారు. 47 ఆగస్టు 15 న నైజాం స్వతంత్రం ప్రకటించుకున్నాడు. అప్పటినుంచీ పట్టణ మధ్యతరగతులలో బలమున్న స్టేటు కాంగ్రెసుకూడా మితవాద పరిధుల్లో పోరాటం ప్రారంభించింది. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుపార్టీలు అంతకుముందు నుంచీ చేస్తున్న పోరాటాన్ని తీవ్రతరం చేశాయి. ఇండియన్ యూనియన్లో ఏర్పడిన నెహ్రూ ప్రభుత్వం మాటల్లో హైద్రాబాద్ ప్రజలకూ, చేతల్లో నైజాం నవాబుకూ సహాయం చేసింది. నైజాంతో యూనియన్ ప్రభుత్వం చేసుకున్న యథాతథపు ఒడంబడిక ఇందుకు ప్రబల నిదర్శనం. సోషలిస్టుపార్టీ పేరు పెట్టుకున్న జయప్రకాశ్, ఆయనపార్టీ నెహ్రూ ప్రభుత్వపంథాను నిరసించి పోరాటశక్తులతో చేతులు కలిపితే వారికి విప్లవ స్వభావమున్నట్లు ప్రజలు అర్థం చేసుకునేవారు కాని సోషలిస్టుపార్టీ ఆపని చేయలేదు. నైజాంతో, యూనియన్ ప్రభుత్వం తెగతెంపులు చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. 'యథాతథపుఒడంబడిక'ను 'రష్యన్ జర్మన్ నిరాక్రమణసంధి'తో పోల్చిసమర్థించింది. ఒక్కముక్కలో చెప్పాలంటే నైజాం కాళ్లచుట్టూ నెహ్రూప్రభుత్వం తిరిగితే, నెహ్రూచుట్టూ సోషలిస్టునాయకులు ప్రదక్షిణం చేశారు. కాని జయప్రకాశ్ గుంటూరు వుపన్యాసంలో

ప్రత్యేగాత్మ

"యథాతథపు ఒడంబడిక నైజాంప్రజలకు అన్యాయంచేసింది. నవాబుకు లాభం చేకూర్చింది" అని వాస్తవాన్ని ఒప్పుకున్నాడు. కాని యీ అన్యాయంలో తాముకూడా భాగస్వాములమనే విషయం ఆయన మర్చిపోయి వుండవచ్చు. ఇప్పటికైనా 'నైజాం నవాబు రద్దుకావాలి. హైద్రాబాదు పటంలో తుడిచిపెట్టుకుపోవాలి. ఆంధ్ర, మహారాష్ట్ర, కర్నాటక ప్రాంతాలలో ఆయాప్రజలు చేరపోవాలి. ఈ పోరాటాన్ని ప్రజలే సాగించాలి' అని జయప్రకాశ్ స్పష్టంగా చెప్పటం ఆహ్వానించదగిందే! కాని హైద్రాబాదు ప్రజల భవిష్యత్తును తేల్చటంలో అగ్రగాములుగా వున్న ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీలకు వ్యతిరేకవైఖరి తీసుకోవటం నైజాంకు మద్దతు యివ్వటంతప్ప మరేమీ కాదు. పిరికిపందల నిందలనూ, యూనియన్ ప్రభుత్వ ద్రోహాన్నీ లెక్కచేయకుండా తమ రక్తమోడ్చి 6 జిల్లాలలో 2500 గ్రామాలను ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీలు విముక్తిచేశాయి. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా జాగీర్దారీ విధానాన్ని రద్దు చేశాయి. దున్నేవాడికే భూమి పంచాయి. స్వతంత్రం అనే పదం యొక్క నిజమైన విలువను చాటాయి. అటువంటి కమ్యూనిస్టులు నైజాంను బలపరుస్తున్నారని జయప్రకాశ్ నిందారోపణచేశాడు. ఈనింద పచ్చి అబద్ధమని రోజూవచ్చే వార్తలే తెలియజేసినా జయప్రకాశ్కు వాటిని తెలుసుకోవలసిన అవసరం కలగలేదు. సోషలిస్టు పత్రిక 'బ్లిట్జ్' స్పష్టంగా ఈ నిందారోపణను ఖండించింది. అసలు ఈ నిందవేసిన ఎ. పి. ఐ. విలేఖరే చెంపలు వేసుకున్నాడు. అయినా కాలదో షంపట్టిన ఈ అబద్ధాన్ని ప్రచారం చేయడానికి జయప్రకాశ్కు సిగ్గువేయలేదు. ఈ నింద నైజాం నోటినుంచే వచ్చిందైనా జయప్రకాశ్కు వెగటేయలేదు. ప్రజలే పోరాటం సాగించాలి అంటూ పోరాటం సాగించిన ప్రజలను తిట్టటం అవకాశవాద బల్లోపాతాలు వల్లేవేసిన జయప్రకాశ్కే చెల్లింది. మొత్తం పోరాటమంతా స్టేటుకాంగ్రెసు, సోషలిస్టు పార్టీల తరఫున గుత్తకు తీసుకున్నాడు. కళ్ళూ, చెవులూ వున్న ప్రతివారు పోరాటంలో అగ్రగాములు కమ్యూనిస్టులేనని అంగీకరించారు అయినా ఈ 'సోషలిస్టు నేత' కమ్యూనిస్టుల పాత్రను గురించి అబద్ధాలుతప్ప ఇతరం చెప్పలేకపోయాడు. కమ్యూనిస్టులతో కలిసి పోరాటం చేయకపోవడమంటే సమరరంగంలో ముందు నిలబడి పోరాడుతున్న లక్షల తెలంగాణా ప్రజలను వదిలివేయటమన్నమాట. సోషలిస్టుపార్టీకి ప్రధానంగా విద్యార్థులలో మాత్రం కొంతబలం ఉన్నదని అశోక మెహతాయే అంగీకరించాడు. యీ బలంతోనే జయప్రకాశ్ నైజాంను రద్దు

మిగతా 15 వ పేజీలో

సంపాదకీయం

విప్లవ శక్తులు ఐక్యమవాలి నైజాం ప్రజలను సాయుధులను చేయాలి

శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి న్యూఢిల్లీలో బాజా భజంత్రీలతో గవర్నర్ జనరల్ గద్దెనెక్కారు. పండగ ముస్తాబుతో న్యూఢిల్లీ వాతావరణం సంతోష చిహ్నంగావుంది. అదే సమయంలో నైజాంలో నియంత రజ్వీ ఆధిపత్యాన రజాకార్లు గ్రామ గ్రామాన్ని తగులబెడ్తూ ఇంటింటినీ దోస్తూ మానవ మారణహోమం చేస్తున్నారు. నైజాం మందుగుండు వాసనలతో బొబ్బరిల్లి పోతోంది దీనికి కారణం ఎవరు ?

మనకి అరచేతిలో స్వర్గం చూపించిన నాయకత్వం అధికారంలో వుంది. ప్రజల గొంతును ఫిరంగిమోతలలో వినబడకుండా చేసి యథాతథపు ఒడంబడిక పేరిట నైజాం ప్రజాసమరాన్ని వెన్నుపోటు పొడిచింది.

ఇండియన్ నేషనల్ కాంగ్రెసు, వారి అనుయాయులు స్టేటుకాంగ్రెసు, నైజాముతో లొంగుబాటుగా సిగ్గుమాలిన రాజీ బేరా లాడుతూ వచ్చారు ప్రజా సమరాన్ని ఉద్ధృతపర్చేందుకు తృణీకరించారు. పైపెచ్చు దాన్ని మొగ్గలోనే త్రుంచివేయాలని ఆరాటపడ్డారు. మహారాష్ట్ర సోషలిస్టు నాయకుడు ప్రజలకు ఆయుధాలివ్వాలని చూస్తే బొంబాయి ప్రభుత్వం అతనిని కారాగారంలో బంధించింది. అదే విధంగా సి.పి.,యు.పి. ప్రభుత్వాలుకూడా చేసినాయి ఇంకో మెట్టు పైకివెళ్ళి మద్రాసు ప్రభుత్వం నైజాం సమర నాయకులను పట్టిచ్చి వారిహత్యలకు పాల్పడింది. మద్రాసు కాంగ్రెసుమంత్రుల అరిచేతిలో ప్రజలకు కనిపించేది స్వర్గంకాదు, భద్రాచలంలో పట్టి నైజాంహంతకుల కప్పచెప్పితే వారిచే కాల్చివేయబడ్డ కార్మిక నాయకుడు శేషగిరిరావు ఉష్ణరక్తం.

నైజాంలో ఉన్న ఆయుధాలతోనే వీరోచితంగా పోరాడుతున్న తెలంగాణా రైతులను అప్రదిష్టపాలుచేయాలని, కమ్యూనిస్టులు నైజాం కలిశారని ఒక అభాండాన్ని సృష్టించారు. పోరాటశక్తులను ఈవిధంగా చీలుస్తే ఎవరికి లాభమో కూడా గుర్తించలేని అజ్ఞానంతో ఆచార్య రంగావంటివారు ఈ అభాండాన్ని బుజాన వేసుకుని మోస్తున్నారు.

కాంగ్రెసు మితవాదులిలా ఉంటే అతివాదులనుకునే సోషలిష్టులుకూడా ఈపంథానే తొక్కుతున్నారు. ప్రజలలో విశ్వాసముంచి పోరాడేందుకు బదులు ఇండియన్ యూనియన్ సైన్యాలు నైజాంపైకి ఎప్పుడు దండెత్తుతాయా అని నోరు తెరుచుకు చూస్తున్నారు. దానికై ప్రార్థిస్తున్నారు. అజేయంగా కమ్యూనిష్టు నాయకత్వంతో నడుస్తున్న పోరాటానికి అపార్థాలు కల్పిస్తూ కమ్యూనిష్టులపై అనవసరధ్వజం ఎత్తుతున్నారు.

ఇవన్నీ నైజాంకు కాళ్ళిచ్చాయి. కాశిం రజ్వీకి చేతులనిస్తున్నాయి. రజ్వీ ఇదేఅనువుగా తన నాజీప్లాను తయారు చేస్తున్నాడు. రోజూ చిత్రహింసలకు తాళలేక నైజాం ప్రజలు యూనియన్‌కు వలసపోతే ఆ సమస్యను పరిష్కరించటానికి యూనియన్ నాయకులు అవస్థపడతారు. పైగా యూనియన్‌లో ఈసమస్యతో మతకలహాలు రేగితే, దాంతో యూనియన్ శాంతిరక్షణతో యూనియన్ ప్రభుత్వం తమ తలమునుగుతుంది. అప్పుడే రహస్యంగా ఆయుధాలతో నిజాంను ముంచి యుద్ధానికి తయారవుతున్నాడు రజ్వీ. ఈలాంటి రజ్వీప్లానును భగ్నపర్చేబదులు అనవసర కాలయాపన జరుగుతోంది.

ఈ మధ్యనే జరిగిన రాజీ సంభాషణలు విఫలమయ్యాయి. ఇదిగో చూసుకో అని యూనియన్ నాయకులు బెదిరిస్తున్నారు. కాని నైజాం ప్రజల అండతో పోరాటం సాగించాలని ఏమాత్రం ప్రయత్నించడం లేదు.

గవర్నరు జనరల్‌లు మారినంతమాత్రాన ఏమీ ప్రయోజనం లేదని ఇప్పటికైనా పోరాటశక్తులన్నీ గ్రహిస్తాయనుకుంటాం. నైజాం ముష్కరశక్తిని ఒంటరిగా నిలబడి ఎలా తెలంగాణా పోరాడుతుందో ఆ గుణపాఠం నేర్చుకుంటారని తలుస్తాం. ఎప్పటికైనా ప్రజలు రంగమందు దిగితేనే విజయం సాధించేది. పూర్తి విజయసాధనకు పోరాటశక్తుల ఐక్యత ఎంత అవసరమో అందరికీ తెలుసు. యూనియన్ సైన్యాలు ఎప్పుడు ప్రవేశిస్తాయని సోషలిష్టులవలె తెలంగాణా రైతు చేతులు ముడుచుకు కూచోలేదు. అతనికి తెలుసు. యూనియన్ సైన్య ప్రవేశం నైజాం నవాబును గద్దెమీదనుంచి దింపదు. విశాలాంధ్ర నిర్మాణం జరగదు. మహారాష్ట్రులు కన్నడలు వారి సోదరులలో కలసి రాష్ట్రాలను యేర్పాటు చేసుకోలేరు. యూనియన్ సైన్య ప్రవేశం గద్దెపై సురక్షితంగా వున్న నైజాంనవాబుతో తిరిగి యింకొక సిగ్గుమాలిన సంధికి దారితీస్తుంది. శత సం॥ల నుంచి నైజాం రైతాంగాన్ని పీల్చి పిప్పిచేస్తున్న భూస్వామ్య విధానం రక్షించబడుతుంది. ఇదంతా తెలుసుకునే తెలంగాణా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తోంది. ఇతరులకు మార్గదర్శకంగా అపంచ

(తరువాయి 13 వ పేజీ)

అసలే కోతి.... తప్పత్రాగితే-?

'మాతృభూమి' సంపాదకీయ వ్యాఖ్య

కమ్యూనిస్టు వ్యతిరేకతకు ప్రసిద్ధిగన్న కాంగ్రెసు దినపత్రిక మాతృభూమి మే, 24 సంపాదకీయం ప్రచురిస్తున్నాం. మలబారులో కమ్యూనిస్టులవేట పేరిట జరుగుచున్న అత్యాచారాలు చివరకు కమ్యూనిస్టు వ్యతిరేకులు కూడా సహించరానివిగా ఉన్నాయనేందుకు ఇంతకన్నా నిదర్శనం వేరే అక్కర్లేదు. కేరళరాష్ట్ర కాంగ్రెసు నాయకుడైన గోవిందన్ నాయర్ ఎమ్. ఎల్. ఏ. లాంటి వారల అసత్య ప్రచారపు బండారాన్ని వారిని సమర్థించేవారే బయట పెట్టాల్సిన గతి ప్రాప్తించినదంటే కాంగ్రెసులో పేరుకుపోయిన కుళ్లు ఏమిటో తేలికగా అర్థం అవుతుంది. మాతృభూమి జైలులో కామ్రేడ్ శంకరన్ నాయర్ హత్యపై ఇదివరకొక సంపాదకీయం వ్రాసింది. దానిని నవయుగ జూన్ 20వ తేదీ సంచికలో ప్రచురించాం. తిరిగి ఆ సంపాదకీయంపై వచ్చిన ఛాలెంజికి సమాధానంగా సంపాదకీయం వ్రాసింది—సం.

మే 18న శంకరన్ నాయర్ హత్యపై మేం వ్రాసిన సంపాదకీయాన్ని విమర్శిస్తూ శ్రీ గోవిందన్ నాయర్ ఎమ్. యల్. ఏ. కన్ననూరు బహిరంగ సభలో మాట్లాడిన విషయాలను చూసి చాలా ఆశ్చర్యపోతున్నాం. దానిని చూస్తే మే 18 సంపాదకీయంలో మేం యిచ్చిన వార్నింగ్ యింకా ముందుగానే యిచ్చి వుండాల్సిందనీ అదికూడా పనిచేయలేదనీ కనిపిస్తోంది. అనుకున్న దానికంటె యెక్కువగా విషం వ్రేళ్ళదాకా చొచ్చుకుపోయినట్లు కనిపిస్తోంది. హింస ప్రయోగం చేయాలనే వాదం సాధారణ వాలంటీరుల బుర్రలలో వుందని అభిప్రాయపడ్డాం. కాని యిలాంటి బాధ్యతగల నాయకులు దానిని బలపరుస్తూ పోత్సహిస్తున్నారని యెలా తలంచగలం ?

శంకరన్ నాయర్ మరణాన్నిగూర్చి విచారించేందుకు విచారణకమిటీని యేర్పరచాలని మేం రాసినదానిని గురించి గోవిందనాయర్ మాట్లాడుతూ—

"పరిస్థితులు తెలుసుకోకుండా చేతికివచ్చిన తప్పుడురాతలు రాయటం ప్రమాదకరం. ఈ రోజున కమ్యూనిష్టుపార్టీ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించింది. అటువంటి పార్టీసభ్యులను కాల్చి చంపడం సర్వసాధారణం. ప్రపంచయుద్ధంలో శత్రుదేశాల ప్రజలను ఎంతమందిని బ్రిటన్ చంపలేదు ? అన్ని తరగతుల ప్రజలు మృత్యువాతపడలేదా ? ఆ మరణాలని గురించి విచారించేందుకు విచారణకమిటీని వేయాలని ఏపత్రికా సంపాదకీయం వ్రాసినట్లు నాకు జ్ఞాపకంలేదు." అని అన్నారు.

ఇందులో మామీద మొదటి విసురు మేం తప్పుఅర్థం చేసుకునేలా ప్రచారం చేస్తున్నామని. అయితే శంకరన్‌ను అరెస్టు చేసిన మరునాడే జైలులో చనిపోయిన మాట అబద్ధమని తను అనగలడా? శంకరన్ చనిపోవునప్పుడు హాస్పటలులో బాగా దెబ్బలు తగిలి ఉండలేదా? ఇది అబద్ధమని ఎవరైనా అనగలరా? చనిపోయిన తదనంతరం బంధువులకు ఆయన మృతదేహాన్ని ఇవ్వక వారికి చెప్పకయే పూడ్చిపెట్టడం జరుగలేదా? కాకపోతే నిజవార్తలను బయటపెట్టి మా సందేహాలను ప్రజల సందేహాలను దూరం చేయండి. అలా కాక నిజమయితే మేం ఇచ్చిన అపార్థమేమిటో తెలవియ్యండి. అపార్థం వచ్చే వీలసలెక్కడుంది?.

అయితే గోవిందన్ గారు ఈ విషయాలకి అసలు తావులేదని అనుకున్నారు. కనుకనే రెండో విసురు విశిరారు "అయితే మట్టుకు ఏమి" అని.

కాంగ్రెసు ఆశయాలలో నమ్మకముండి, ప్రజాతంత్రాన్ని వాంఛించే ఒక పెద్దమనిషి ఇంత చేలతనంగా మాట్లాడటం అసంతృప్తికరమైన విషయం. అన్‌చియం దగ్గర జరిగిన కాల్పులలో ఏడుగురు కమ్యూనిష్టులు మరణిస్తే దానిపై మా సంపాదకీయంలో పోలీసులను అరాజకం అణచినందుకు ప్రశంసించాం. ఆ పరిస్థితులలో పోలీసులు అంతకన్న చేయునది ఏమీలేదు. కాని శంకరన్ నాయర్ మరణాన్ని గూర్చి అటువంటిపరిస్థితులు ఏమీలేవు. అన్ చియం దగ్గరకూడా లొంగిపోయిన కమ్యూనిష్టులలో ఒకరిని కాల్చిచంపటం జరిగింది. తమ అధీనంలో ఉన్న వ్యక్తిని ఇలా కాల్చి చంపటం అంటే ఏమిటో ? కమ్యూనిష్టు వ్యతిరేకత ఇంకా మమ్మల్ని అంత గ్రుడ్డివారిగా చేయలేదు......

న్యాయచట్టాలను తయారుచేసే ఎసెంబ్లీ సభ్యునికి ఇంకొక విషయం జ్ఞాపకం చేస్తున్నాం. ఈనాటికికూడా కమ్యూనిష్టుపార్టీ నిషేధించబడలేదు. కమ్యూనిష్టుపార్టీ సభ్యుడయినంత మాత్రాన ఏఒక్క వ్యక్తి దోషి కాలేడు. అతనూ ఇండియాలో పౌరుడే. అంతర్జాతీయ న్యాయచట్టాలు, శత్రుదేశంతో యుద్ధం చేయుచున్నప్పుడుకూడా లొంగిపోయిన ఖైదీని చంపటం అధర్మమని చాటుతున్నాయి. ఎమ్. ఎల్. ఏ. గారు మాసంపాదకీయం యువకులను నిరుత్సాహపరుస్తుంది అని చెప్పారు : అనవసర హింసాప్రయోగంచేసే వారిపై మా సంపాదకీయం పని చేసినందుకు సంతోషిస్తున్నాం.

ప్రజలను హింసకు పురికొల్పటం తప్పుడు నాయకత్వం చేయవలసినపని. సరిగా కోతిని

(మిగతా 18 వ పేజీలో)

"మరో యుద్ధానికి మేం ఆహుతికాం"

ప్రపంచ యువకుల ముక్తకంఠం

ఎ. కె. ఆర్. బి

అమెరికా మరో యుద్ధానికి జోరుగా సన్నాహాలు చేస్తున్నది. నిర్బంధ సైనిక సమీకరణకు బిల్లు జారీచేయబడింది. ఆ బిల్లుపై ట్రూమన్ జూన్ 24న సంతకంచేసినట్లు ప్రకటించ బడింది. దాని ప్రకారం 16–25 సం॥ రాల మధ్య వయస్సుగల యువకులందరూ సైన్యంలో నిర్బంధంగా సమీకరించబడతారు. కాని యీ నిర్బంధ సైనికసమీకరణకు వ్యతిరేకంగా అమెరికన్ యువకులు సాగిస్తున్న వుద్యమాన్ని గురించి వార్తలు రూటర్ మొదలైన పెట్టుబడిదారీ వార్తాసంస్థలు బయటకు పొక్కనీయడంలేదు. యుద్ధంవల్ల లాభించేది సామ్రాజ్యవాదులే. వారు తమ స్వార్థాల కొరకు ప్రపంచ ప్రజలను మారణహోమంలోకి యీడ్చ చూస్తున్నారు. కాని యువజనులు మరోయుద్ధాన్ని సహించరు. యుద్ధోన్మాదుల కుట్రలను శాంతికాముకుల శ్రేణికి అగ్రగాములుగా యువజనులు ప్రతిఘటించి తీరుతారు. ప్రతిఘటించుతున్నారు. మరో యుద్ధాన్ని సహించమని చాటుతున్నారు.

అమిరికను యువజనులు 1948 ఫిబ్రవరి 15, 16 తేదీలలో సార్వజనిక సైనిక సమీకరణ వ్యతిరేకంగా ఒక యువజన మహాసభను జరిపారు. మెథడిస్టు విద్యార్థి సంఘం, యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఫర్ డెమాక్రసీ, యునైటెడ్ నీగ్రో అండ్ అలైడ్ వెటరన్స్, యంగ్ ప్రోగ్రసివ్ సిటిజన్స్ ఆఫ్ అమిరికా మొదలైన వివిధ మత సాంఘిక రాజకీయ యువజన సంస్థలకు చెందిన యువజనులు ఆ మహాసభలో పాల్గొన్నారు. మొత్తం 19 అమిరికను యువజన సంస్థలు అందులో పాల్గొన్నవి. అమిరికను ప్రభుత్వం సార్వ జనిక నిర్బంధ సైనిక సమీకరణకు చట్టాలను జారీ చేసేందుకు బదులు అమిరికను యువజనుల క్షేమంకొరకు వారికి కావలసిన యిండ్లు వసతులు విద్య, వైద్య సౌకర్యాలు ఉద్యోగం గ్యారంటీ మొదలయిన యువజన అవసరాలను కల్పించేందుకు చట్టాలు జారీ చేయాలని ఆ యువజన మహాసభ కోరింది.

అమెరికన్ ప్రభుత్వం యీ నిర్బంధ సైనిక శిక్షణకొరకు 500 మిలియనుల డాలర్లు మంజూరు చేసింది. దీన్నంతా మరో మారణ యుద్ధ సైనిక సన్నాహాలకై వినియోగించేందుకు బదులుగా అమెరికన్ యువజనులను విద్యావంతులుగ చేసేందుకుపయోగించమని యువజనులు కోరారు. ఆడబ్బు 10 వేలమంది విద్యార్థులను మూడు సంవత్సరాలపాటు వుండే పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులు చదివించేందుకు ప్రతి జిల్లాలోని టెక్నికల్ స్కూలు కు 75 వేల డాలర్ల చొప్పున సహాయం చేయడానికి సరిపోతుందట. అలా పెద్దపెట్టున విద్యాభివృద్ధికి సహాయం చేసిన యింకా ఆ మొత్తంలో 15 మిలియను డాలర్లు మిగులుతుందని, అది జాతీయ ఆరోగ్యాభివృద్ధిస్కీములకు సరిపోతుందని అంచనా వేయబడింది. కనుకనే దేశాన్ని యువజనుల స్థితిగతులను అభివృద్ధి చేసేందుకుపయోగించవలసిన ధనాన్ని యుద్ధోన్మాదుల స్వార్థంకొరకు యువకులను తదితరులను యుద్ధంలోకి యీడ్చే ట్రూమన్-మార్షలుల పంథాను అమెరికను యువజనులు ప్రతిఘటించుతున్నారు. ఈ మహాసభముందు అనేక విశ్వవిద్యాలయాల్లో, అనేక పట్టణాల్లో అమెరికా అంతటా యువకులు యుద్ధవ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

అమెరికా చైనా అంతర్యుద్ధంలో జంగ్-కై-షేక్‌కు ఆయుధ సహాయం విరివిగా చేస్తున్నదనేది జగద్విదితమే. కెనడానుండి ఆయుధాలు చైనాకు పంపబడటాన్ని శాంతికాముకులైన కెనడాయువకులు చూస్తూ వూరుకోలేకపోయారు. చైనాకు జరుగుతున్న ఆయుధసరఫరాకు వ్యతిరేకంగా ఆందోళన లేవదీశారు ఇందులో కార్మికులు, విద్యార్థులు, మతసంస్థలకు చెందిన యువజనులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. టోరంటో యూనివర్సిటీ విద్యార్థులు కెనడానుండి చైనాకు మారణాయుధాలు పంపడాన్ని ఖండించుతూ తీర్మానించారు. అమెరికాలోని చైనా రాయబారి అయిన వెల్లింగ్టన్‌కూ, ఫిబ్రవరి 5న కొలంబియా విశ్వవిద్యాలయానికి వచ్చినప్పుడు తమ విశ్వవిద్యాలయాన్ని జంగ్-కై-షేక్ యుద్ధానికి అనుకూల ప్రచారకేంద్రంగా వుపయోగించుతున్నందుకు, విశ్వవిద్యాలయంలోకి వచ్చినందుకు అసమ్మతిగా 150 మంది యూనివర్సిటీ విద్యార్థులు విశ్వవిద్యాలయం వద్ద పికెట్ చేశారు. "చైనావిద్యార్థుల హత్యలకు అసమ్మతి తెలుపుతున్నాం." "చైనా విద్యార్థులకు కావలసినది తుపాకిగుండ్లుకాదు. పుస్తకాలు" అని నినాదాలు వ్రాయబడిన అట్టలతో విద్యార్థులు ప్రదర్శనాలు జరిపారు. ఈ యుద్ధోన్మాద వ్యతిరేక వుద్యమం మాంట్రియల్‌లో వున్నతస్థాయి చేరుకుంది. కెనడియన్ మారణాయుధాలను జంగ్ సేనలకు చేరవేయడానికి ఒక ఓడ మాంట్రియల్‌నుండి బయలుదేరింది. ఇది పసికట్టి నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ యూత్, స్టూడెంటు క్రిస్టియన్ మువ్‌మెంటు అనే సంఘాలకు చెందిన యువజనులు వెంటనే ఓడవద్ద పికెటు చేశారు.

ఫ్రెంచి యువజనులు కూడా యిదే మార్గాన్ని అనుసరిస్తున్నారు. ప్రపంచంలో యెక్కడున్నా యువజనులు యుద్ధాన్ని రెచ్చగొట్టే చర్యలకు పచ్చి వ్యతిరేకులమనిబుజువు చేస్తున్నారు. యుద్ధోన్మాదులైన-ఆంగ్లో అమిరికన్ సామ్రాజ్యవాదులకు ఫ్రెంచి సామ్రాజ్యవాదులు దాసోహం అన్నారు: అమిరికా అప్పు యిచ్చినందుకు దాన్ని సంతృప్తి పరచడానికి నానా శ్రమ పడుతున్నారు. స్వతంత్రంకోసం పోరాడు తున్న వియట్‌నామ్‌ను నాశనంచేసి తిరిగి దానిపై ఫ్రెంచి పెత్తనం నెలకొల్పడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వియట్ నామ్‌పై యుద్ధాన్ని తీవ్రతరం చేసేందుకుగాను ఫ్రెంచి ప్రభుత్వం మిలటరీసర్వీసును 12 నెలలనుండి 18 నెలలకు పెంచింది ఇది సోవియట్‌కు తూర్పు యూరప్ ప్రజా

మిగతా 15వ పేజీలో

వ్యవసాయక విప్లవం

చైనా కమ్యూనిస్టుల విధానం

ప్రస్తుతమున్న భూస్వామ్య విధానం రద్దయి సవ్యమైన మార్పులు జరగాలంటే ఏవిధానం అవలంబించాలి. దున్నేవానికే భూమి అన్న సిద్ధాంతం అమలుపర్చాలంటే యెవరు భూస్వామి? యెవరు రైతు? యెవరు దోపిడీచేస్తున్నారు? యెవరు చేయటంలేదు? అన్న విషయాలు నిర్ధరణ చేయకపోతే వ్యవసాయక పరిణామాలు జయప్రదంగా నెరవేరవు. నేడు మనకు వచ్చిన ఈ ప్రశ్నలే చైనాలోనూ ఉదయించినాయి. వాటిని చైనాకమ్యూనిస్టులు శాస్త్రీయంగా ఆలోచించి సిద్ధాంత రీత్యా పరిష్కరించారు.

ప్రస్తుతం భూమిహక్కు వున్నదనే వారందరినీ అనేక తరహాలుగా విభజించారు. ఈ విభజనకు మూలం తాతముత్తాత పూర్వపుచరిత్రలు మాత్రమేకాక ఫలితాన్ని పొందేందుకు ఏ విధానాన్ని అతను వుపయోగిస్తున్నాడు అన్న దానిని బట్టి ఈ తరహాలను చేశారు. ఈ విభాగం చేయటంలో దోపిడీచేసే వానికి చేయబడే వానికీ ఉండే సంబంధం ఎక్కువగా ఉపయోగపడుతుంది.

1. భూస్వామి: చాలా ఎక్కువగా భూమి ఉంటుంది. అతను పూచికపుల్లయినా ముట్టడు. రైతుల దోపిడిపై ఆధారపడతాడు. కుటిలనీతితో ఇతరులనుంచి లాభాలు రాబట్టుతాడు. ఇతడు భూస్వామి.

2. ధనిక రైతు: ఎక్కువగా భూమి ఉంటుంది. పశువులు వ్యవసాయపు పనిముట్లు కలిగి ఉంటాడు. పనివానితో సమానంగా కష్టిస్తాడు. అయినా అనేక మందిని కూలిచ్చి దోపిడీ సాగిస్తాడు.

ఈ మాదిరి రైతులు చైనాలో అనేకులున్నారు. వీరు భూస్వాముల దోపిడీ నీతిని అవలంబించి భూస్వాములలో జత కలుస్తారు. రెండవవైపున రైతులా పని చేస్తారు. ఇలాంటివారు ఎక్కువగా భూస్వాముల అనుయాయులు.

3. మధ్యతరగతి: పెద్ద మొత్తంగా పొలం ఉండదు. కుటుంబానికి కావలసిన ఫలసాయం వచ్చేది ఉంటుంది. పశువులు వ్యవసాయపు పనిముట్లు ఉంటాయి. కష్టించి పని చేస్తారు. ఇతర కూలీలపై ఆధారపడరు. పడినా ఎంతో కొద్దిగా ఉంటుంది. ఇలాంటివారు మధ్యతరగతి రైతులు.

4. బీద రైతులు: కొద్దిగానే పొలం ఉంటుంది. కొద్ది పశువులు, పనిముట్లు ఉంటాయి. కష్టించి పని చేస్తారు. అయినా ఫలసాయం చాలక శరీర కష్టాన్ని కూలికి అమ్ముకుంటారు. వీరు బీదరైతులు.

5. వ్యవసాయ కూలీలు: వీరికి భూమి పుట్ర ఉండదు. పశువులు పనిముట్లు లేవు. వ్యవసాయ పనులు చేయటానికి వారి కష్టాన్ని అమ్ముకుంటారు.

ఈ విధంగా సామాన్య విభాగంచేయబడుతోంది. ఇందులో అనేక క్లిష్ట సమస్యలు ఉన్నాయి. పొలాన్ని కౌలుకిచ్చుకునేవారూ, పూర్తికాలం పాలేళ్ళను పెట్టుకునేవారు దోపిడీగాండ్రేనా? భూస్వాములేనా? ధనికరైతులేనా? అనే ప్రశ్న వస్తుంది. వీటికి కొన్ని మినహాయింపులుంటాయి. ఒక విధవకాని, తల్లి తండ్రిలేని ఒక అనాధబాలుడుగాని ఉంటే వాళ్లు స్వంతంగా వ్యవసాయంచేయటం అసంభవం. అలాగే క్షతగాత్రుల విషయం కూడ. వీరికి మినహాయింపుగా సాధారణ విషయంలో వర్తిస్తుంది. అయితే డాక్టర్లు, లాయర్లు, వుద్యోగులు వున్నారు. మరి వారి సంగతి అని అడగవచ్చు? వారికి కొద్ది పొలంమాత్రం వుండి వారి వృత్తివల్ల వచ్చే ఆదాయం సాధారణమైనది అయితే ఈ మినహాయింపు వర్తిస్తుంది. కాని వారి వృత్తి ఆదాయం యెక్కువైనా, వారి పొలం యెక్కువైనా ఈ మినహాయింపు వర్తించదు.

ఇంతా చూసినప్పటికీ మధ్యతరగతి రైతును, ధనికరైతును విడదీసి కనుక్కొనే దెలా అన్న ప్రశ్న ఉదయించవచ్చు. సాధారణంగా మధ్యతరగతి రైతులు ఎక్కువగా ఇతరుల కష్టంపై ఆధారపడరు. ఏదో కొంతమంది దినకూలీలను పెట్టుకున్నా లేక కొంత పొలాన్ని కౌలుకిచ్చుకున్నా లేక కొద్ది అప్పులు పెట్టినా, వారు ధనికరైతులు కాలేరు. ఈ విషయంలో చైనాలో కమ్యూనిస్టు పార్టీ ఒక నిర్దిష్ట విధానాన్ని అవలంబించింది. రైతుయొక్క నికరాదాయంలో నాలుగవభాగం కన్నా ఎక్కువ ఇతరుల నుండి మూడు సంవత్సరాలు వరుసగా లాభంక్రింద గుంజుకున్నట్లయితే అతనిని ధనికరైతు తరగతిలో చేర్చవచ్చు.

2 కమ్యూనిస్టుల హత్య 7 గురు కమ్యూనిస్టుల అరెస్టు!!

విజయవాడ, జూన్ 13

కొత్తపేటలో కమ్యూనిస్టుల ఇళ్ళపై దాడి చేసి రౌడీలు కాంగ్రెసువాదులు కమ్యూనిస్టుల్ని తీవ్రంగా కొట్టారు. తత్ఫలితంగా ఇద్దరు కమ్యూనిస్టులు మరణించారు.

ఈ విషయంలో విచారణ జరపటానికి వెళ్ళిన పోలీసువారు 7 గురు కమ్యూనిస్టుల్ని అరెస్టు చేశారు!?

బీహారులో ఇద్దరు రాజకీయ ఖైదీలమరణం

బిగుసరాయి జైలులో రాజకీయ ఖైదీలకి సౌకర్యాలు పూజ్యం. 60 70 మందికంటే ఎక్కువమంది వుండటానికి వీల్లేని గదుల్లో 200 మంది ఖైదీలనుంచుతున్నారు. వైద్య సౌకర్యాలు శూన్యం. ఆహారం సరియైనది యివ్వడం లేదు. తమకు కనీస సౌకర్యాలు కలిగించాలంటూ రాజకీయ ఖైదీలు 200 మంది నిరసన వ్రతం సాగించారు. జైలు అధికారులు నిర్లక్ష్యం చేశారు. ఖైదీల ప్రాణాలను తృణప్రాయంక్రింద గణించారు. తత్ఫలితంగా యిద్దరు రాజకీయ ఖైదీలు మరణించేరు. వీరిద్దరు ప్రముఖ రైతు సేవకులు.

జర్మనీ విభాగానికి తెరవెనక అమెరికా కుట్రలు

లండన్‌లో అమెరికా ఆధిపత్యం క్రింద ఆరు పశ్చిమరాజ్యాలు సమావేశమై జర్మన్ విభాగానికి అమెరికాతో చేతులు కలపటంతో జర్మనీ భవిష్యత్తులో తుఫాను బయలుదేరింది. బ్రిటన్ అమెరికాలు తమ ఆక్రమిత ప్రాంతంలో ద్రవ్యచలామణీలో మార్పులు చేయడం, దాంతో రష్యా తన ఆక్రమిత ప్రాంతంలో తప్పనిసరిగా నాణాలలో మార్పు తీసుకురావడం, ఇప్పుడు ఏ నాణాలు చెల్లాలి బెర్లిన్ అంతటా అనే సందిగ్ధ స్థితిలో జర్మన్ భవిష్యత్తు యిమిడివుంది. ఈ తుఫాను ముదిరి విప్లవపరిణామాలు పొందేదిలా కనిపిస్తోంది. జర్మన్ ప్రజలలో ఎక్కువ బలంగల సోషలిస్టుయూనిటీ పార్టీ రష్యన్ నాణాలు చెల్లాలని తీవ్రప్రచారం ఆరంభించింది. రష్యా బ్రిటన్ అమెరికాలమధ్య రోజు రోజుకీ అఘాతం పెరుగుతోంది.

హిట్లరు ఓడిపోయినప్పుడు మిత్రమండలికి జర్మన్ భవిష్యత్తు గురించి రెండే మార్గాలున్నాయి.

1. జర్మనీలో అభివృద్ధిశక్తులను కూడగట్టి, అవి ఎంత బలహీనంగా ఉన్నా వాటి సహాయంతో, జర్మనీలో ఇంకా మిగిలివున్న నాజీ శక్తులను, యుద్ధ ప్రమాదకులను, పెట్టుబడిదారీ జమీందారీ పద్ధతుల రక్షకులను, సమూలంగా నాశనం చేసి ప్రజాతంత్ర జర్మనీని నిర్మించడం.

2. పూర్వం మాదిరిగానే అభివృద్ధినిరోధకులతో చేతులు కలిపి నాజీశక్తుల సహాయంతో ప్రజాపీడక విధానానికి దోహదం చేస్తూ తిరిగి సోవియట్ యూనియన్ పైకి దాడి వెడలేందుకు జర్మనీ ఒక రంగస్థలంగా ఉపయోగించేటట్లు చేయడం.

యాల్టా, పోట్సుడాం నిర్ణయాలు

యాల్టాలో జరిగిన మిత్రమండలి అధినేతల సమావేశంలో జర్మనీని గురించి ఒక అంగీకారానికి వచ్చారు. అందులో "నాజీ పార్టీని నాజీలు చేసిన చట్టాలను, నాజీలు ఏర్పరచిన సంఘాలను నాశనం చేయటం, అన్ని వర్గాలలోనూ నాజీశక్తుల బలాన్ని తీసివెయ్యటం. ఇంకా ముందు ముందు ప్రపంచ శాంతికి అవసరమైన చర్య తీసుకోవటం జరగాలి. జర్మన్ ప్రజలని నాశనం చేయడం ఎంతమాత్రం ఉద్దేశించబడలేదు. మిలిటరీ తత్వం, ఫాసిస్టుతత్వం నశిస్తేకాని జర్మనీలో శాంతిరావడం కల్ల. శాంతిలేందే జర్మన్ ప్రజలకు భవిష్యత్తే లేదు." పోట్సుడాం దగ్గర సమావేశమైనపుడుకూడా ఈమాదిరి నిర్ణయాలే తీసుకోవడం జరిగింది.

ఈ నిర్ణయాలను ఎవరు ఎట్లా అమలు జరిపారో గమనిస్తే ప్రస్తుత విషమ పరిస్థులకు కారణమెవరో తెలుస్తుంది. యుద్ధోన్మాదు లెవరో, జర్మన్ భవిష్యత్తుకు వ్యతిరేకు లెవరో తెలుస్తుంది.

సోవియట్ జోన్ ...

సోవియట్ ఆక్రమిత ప్రాంతంలో (జంకర్) జర్మన్ భూస్వాముల, మిలటరీదారుల పెత్తనం వ్యవసాయంపై పూర్తిగా రద్దు చేయబడింది. 12, 355 పెద్దభూస్వాముల భూములను ప్రభుత్వం వశపరచుకొని 5 లక్షల బీదరైతులకు పంచిపెట్టింది. ఈ రైతులలో అనేకులు ఇదివరకు పొలంలేని రైతులు ఈ భూమి మొత్తం 75 లక్షల యకరాలు. రైతులకు వ్యవసాయం నిమిత్తం 3500 లక్షల మార్కులు అప్పులుగా ఇవ్వబడ్డాయి. 5 లక్షల పశువులను 6 వేలు దున్నే యంత్రాలను, 27000 వ్యవసాయ పనిముట్లను వారి ఉపయోగార్థం ఇవ్వబడ్డాయి. దాదాపు 23 లక్షల యకరాల భూమి పరిశోధనాలయాలకు ప్రత్యేకించబడింది,

ఈ వ్యవసాయిక విప్లవఫలితాలు చాలా బాగున్నాయి. జర్మనీ భావిలో భూస్వాములకు మిలటరీదారులకు స్థానంలేకుండా చేయబడింది. 35 లక్షల యకరాలకు పైగా నూతనంగా సాగులోకి రావడంవల్ల, జర్మన్ రైతు కోలుకునేందుకు వీలుకలిగింది.

262 కమిటీలను ఏర్పరచి నాజీతత్వాన్ని బీజమంటా నాశనంచేయటం జరిగింది. ఆ ఆశయపోరాట ఫలితంగా అభ్యుదయశక్తుల ఐక్యపార్టీ, సోషలిస్టు యూనిటీపార్టీ ఉద్భవించింది. దాన్ని పశ్చిమరాజ్యాలు ఎంత అడపోసుకొన్నా దానికి జర్మన్ ప్రజలలో విశేషమైన బలం వుంది:

పరిశ్రమలన్నీ జాతీయం చెయ్యబడ్డాయి. కార్మిక స్థితిగతులు బాగుపడ్డాయి. 20000 లక్షల మార్కులు కార్మికాభిమాలకై సం॥రం తూర్పుజర్మనీ ప్రభుత్వం మంజూరుచేసింది.

సోవియట్ ఆక్రమిత ప్రాంత తూర్పు జర్మనీలో యిలావుంటే పశ్చిమరాజ్యాల ఆధిపత్యం క్రింద పశ్చిమజర్మనీలో తిరిగి హిట్లర్ వర్గం తలెత్తింది.

పశ్చిమ జర్మనీలో...

భూస్వామ్య విధానాన్ని రద్దుచేయక పోగా. తూర్పుజర్మనీలో తమ దోపిడి సాగక పారివచ్చిన భూస్వాములందరికీ ఆంగ్లో అమెరికన్ అధికారులు రక్షణ కల్పించారు. 15000 లక్షల మార్కులు కలిగిన ఫాల్ట్రెన్ లాంటి పెట్టుబడిదారులు యీనాటికీ అమెరికన్ ప్రాంతంలో పరిశ్రమలు నడుపుతూ ప్రజలని పీడిస్తున్నారు. ఈ పరిశ్రమలన్నీ హిట్లరు అనుయాయులయిన నాజీ అధికారుల పెత్తనాన నిర్వహించబడుతున్నాయి. పరిపాలనాధికారంలోకూడా నాజీ అధికారులు పెద్దపదవులలంకరించారు. రోలెన్ అనే పెద్ద నాజీ వ్యవహర్త ఈరోజు బొగ్గు పరిశ్రమకు అధినేత చేయబడ్డాడు. తిరిగి హిట్లరులాగే రోలెన్ సాయంతో ఆంగ్లో - అమెరికన్‌లు

12వ పేజీ

అజేయ తెలం

రైతు గెరిల్లా

గెరిల్లాలతో నా

కా



రాయబారవార్తలతో తలదిమ్మెక్కి నాజీనైజాంతో ముష్కరయుద్ధం చేస్తున్న తెలంగాణావైపు నాదృష్టిని మరల్చా. కొంతకాలంనుంచి వార్తా ప్రపంచంలో తెలంగాణా ప్రాధాన్యత వహిస్తోంది. ప్రతినిత్యం హైద్రాబాదు రేడియో, కమ్యూనిస్టులతో ఘర్షణనూ, డజన్లకొద్ది కమ్యూనిస్టుల మరణవార్తలనూ ప్రసారం చేస్తోంది. చైనామాదిరిగా ఇండియాలో కూడ అంతర్యుద్ధానికి నాంది తెలంగాణయే అని (ఆచార్య) ప్రొఫెసర్ రంగా పంచదార పూసిన విషగుళికలను వెదజల్లుతున్నాడు. నల్లగొండ, వరంగల్, కరీమ్‌నగర్, మెహబూబ్‌నగర్, అత్రాఫ్‌బల్దా, అదిలాబాద్, జిల్లాలలోని 2500ల గ్రామాలలో నైజాంనాజీపాలనకు గోరీకట్టామని కమ్యూనిస్టులు ప్రకటిస్తున్నారు. పండిట్ నెహ్రూ బొంబాయి పత్రికా విలేఖరుల సమావేశంలో నైజాం ప్రజానీకానికి ఆయుధాలు యిస్తే అవి కమ్యూనిస్టుల చేతులలోకి పోతాయికనక ఆయుధాలు యిచ్చేందుకు వీలులేదని చెప్పాడు. అయితే రాయబారాల్నే యినుపతెరని చీల్చుకుని, అజేయంగా నిలబడ్డ తెలంగాణ వీరులెవరు? యెక్కడనుంచి వచ్చారు? నైజాం ప్రభువరేణ్యులకు, సర్దార్ పటేల్ లాంటి వారలకు కంటిలోని నలుసులా, తల బొప్పికట్టేలా అమరులై ఆ వీరులెలా నిల్చారు? ఇదే అజేయ తెలంగాణ రైతుగెరిల్లాల అమరగాధ. వీరితోనే నా అనుభవాలు.

ధనమదాంధుల అధికారంలో జమీందారీభూస్వామ్యవిధానంలో వెట్టిచాకిరిలో చెరుకుగడలా నమిలివేయబడుతున్న ప్రజానీకం కళ్ళువిప్పింది. వారిలోనుంచే 'దళాలు' బయలుదేరినాయి. దళాల ఏర్పాట్లను గురించి, తర్ఫీదును గురించీ, నేను చూసినదంతా రాసేతరుణం ఇంకా రాలేదు. ఇప్పుడు బయలుపెట్టే శత్రుకోటికిసాయం చేసినవాణ్ణవుతాను. అయినా చెప్పేందుకు వీలున్న విషయాలు చాలా ఉన్నాయి.

కొండనానుకుని ఉన్న ఒక గ్రామప్రాంతంలో ఉన్న దళం దగ్గిరకి సాయంకాలానికి చేరాను. కాకీ యూనిఫారములతో, నాటుతుపాకులు చేతబట్టుకొని దాదాపు వందమంది యువకులు కనిపించారు. తర్వాత కొన్ని మరతుపాకులు స్టెన్‌గన్సు - శత్రువు దగ్గరనుంచి బహుమతులుగా వచ్చినవి తీసుకొస్తే చూశాను. దళనాయకుడు ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకున్నవాడు. అతను చాలా ధనవంతుడైన రైతుకుటుంబానికి చెందినవాడు. అతనే స్వయంగా 'దున్నేవానికి భూమి' అన్న సిద్ధాంతాన్ని అనులుపర్చి మార్గదర్శకుడయాడు. అతనికున్న వందల ఎకరాలను గ్రామంలోని పేదరైతులకు, వ్యవసాయకూలీలకు పంచాడు. అతను రాజకీయంగా అతని అభ్యుదయ దృక్పథం ద్వారాను, పోరాటాలలో కాకలుతీరిన యోధత్వంద్వారాను నాయకత్వానికి వచ్చాడు. అతనినుంచే నేను అన్ని విషయాలు తెల్సుకున్నాను.

దళమే ప్రజల జీవరక్ష

పరిస్థితులను బట్టి పోరాట రూపం మారుతూ ఉంటుంది. మూడు సం॥ లకి పూర్వం గ్రామంలో ఎర్రజండా నిలిపి అందరూ సంఘంలో చేరారు. వెట్టిచాకిరీకి అన్యాయాలకు స్వస్తిచెప్పారు. కాని జాగీర్దారులు దేశముఖులు ప్రజలపై బడ్డారు. అప్పుడే కొమరయ్య బలి అయ్యాడు. వెంటనే అయిదువేలమంది రైతులు పోగయి రౌడీ బలగాన్ని ఎదుర్కొని పారద్రోలారు. ప్రజలు వారి శక్తిని వారి రక్షణకు ఉపయోగించటం మొదలు పెట్టారు. దేశముఖులు రౌడీగాండ్రు తిరిగి రజాకార్లను పోలీసులను తీసుకొని దాడులు సాగించారు. ప్రజలు యువకుల నాయకత్వం క్రింద వడిశల చేతబట్టారు. వారి రక్షణార్థం తెలుగు

తల్లుల రక్షణార్థం
కోసం అజేయంగ

గ్రామ రక్షణకు 24
పెట్టారు. యువకులు
యేర్పడ్డారు. దళాల నిర

గ్రామదళాల ఎ
కోలేక దుండగీండ్రు 4
రావడం మొదలు
లకు వారిపైఎదురు
కాని పరిస్థితి వచ్చి
నిర్మాణం కొత్త ప
భమయింది. ఒక గ్ర
రగా ఉండే కొన్ని గ్ర
డిగా ప్రత్యేక దళాలు
వారి అత్యవసరమైన ఆ
ఇస్తారు. వారుఒక్కమ
వాహినిలా పనిచేస్త
విభిన్న దళాలుగా అ
సారిగా చర్యలుతీసుకు
చురుకైన వార్తా హరు
లలోకి అతినమ్మకమైన
వీరులను ఏరి తీసుకుం
చేరేందుకు అనేకులుగ
వస్తున్నారు. మిగతా
దళాలలోనే ఉంచుతా

నేను చూసినదళం
బడింది. అందులో

...గా కా

...అమరగాథ

...అనుభవాలు

...ల్య

విశాలాంధ్ర
... నిల్చారు.
...గంటలు కాపలా
...గ్రామ దళాలుగా
...మ్మణానికి నాందిఇది.
...మురుదెబ్బకు తట్టు
...00—500సంఖ్యలో
...ను. గ్రామ దళా
...ప్రతియటానికి అలవి
...దానిలో దళాల
... జరగడం ప్రారం
...రుంనుంచి శాక దగ్గ
...గ్రామాలనుంచి ఉమ్మ
...నిర్మించ బడ్డాయి.
...యుధాలతో శిక్షణ
...మ్రడిగా ఒక్క సైన్య
...రు. అవసరమైతే
...శ ప్రాంతాలు ఒకే
...ంటారు.దళాలమధ్య
...లుంటారు. ఈ దళా
... వారిని, జంకులేని
...వారు. దళాలలో
... రైతుయువకులు
...వారినందరినీ గ్రామ
...రు.
... కొత్తగా నిర్మించ
... ముస్లిములుకూడా

ఉన్నారు. ఒక ముస్లిం యువకుని నీ వెందుకు దళంలో చేరావని అడిగాను. అతను చెప్పినదల్లా ఒకటేమాట, 'దున్నే వాడికే భూమి' అందుకే, నాకోసం–నేను మొదటిసారిగా పొందిన భూమికోసం - నాభూమిని దళమే రక్షించగలదు. రజాకార్ల గురించి అడిగితే వారు ఏమీ తేడా పాటించరు. దేశముఖులను ఎదిర్చిన వారందరూ వారికి సమానమే. దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తే ముస్లిమైనా, హిందువైనా– వారి దృష్టిలో దోషే అని సమాధానం చెప్పాడు. దళంలో ఎక్కువభాగం వ్యవసాయకూలీలున్నారు. వారే దళానికి జీవగర్ర. దళమే ప్రజల జీవరక్ష.

ఉదయం రెండుఘంటలు దళం తర్ఫీదు పొందుతుంది. ఈ తర్ఫీదే సాధారణ రైతు యువకుని నిపుణుడైన గెరిల్లా యోధునిగా మారుస్తోంది. గెరిల్లా పోరాటవిధానంలోను ఆయుధాల ఉపయోగంలోను, సైన్య విన్యాసన నడవడిలోనూ తర్ఫీదు పాఠాలు చెప్తారు. ఇదంతా అతిరహస్యమైన ప్రదేశంలో జరుగుతుంది. అప్పుడు (అన్నం–పప్పు) భోజనం చేస్తారు. భోజనాంతరం, దళం ఇంకొక ప్రదేశానికి మారుతుంది. సాయంత్రం రాజకీయ చర్చలు జరుగుతాయి. రాత్రికిదళం ఇంకొక ప్రదేశానికి మారుతుంది. ఆ ప్రదేశం దళనాయకుడికి తప్ప మిగతా వారి కెవ్వరికీ ముందుగా తెలియదు.

ఇలా దళం తన ఉనికిని నిమిష నిమిషానికీ మారుస్తూ తన కార్యకలాపాలను సాగిస్తుంది దళంయొక్క ఉనికి రక్షణ వార్తాహరులమీద ఆధారపడి వుంటుంది. తను కర్తవ్యంలో ఏమాత్రం అశ్రద్ధ చూపినా దళం సర్వనాశనానికి కారణం అవుతుంది. అటువంటి ద్రోహానికి తత్తుల్యమైన శిక్ష అనుభవించవలసి వుంటుంది. వార్తాహరులకు, దళపతి రక్షకులకు బైనాక్యులర్సు (దూరంగావున్న వస్తువులను చూచేవి) ఉంటాయి. వీటితో వారు శత్రుజాడలు ముందుగానే గ్రహిస్తారు.

ఒకసారి దళసభ్యులు స్నానంచేస్తుండగా దూరంగా శత్రువులు వస్తున్నట్టుగా దళపతి రక్షకులు వార్త తెచ్చారు. శత్రువులు 30 మందిదాకా వున్నారు. వెంటనే రెండు దళాలుగా చీలి ఒకటి శత్రువులకు పక్కవాటుగాను, ఒకటి శత్రువుకు వెనక దిక్కుగాను బయలుదేరినాయి. మొదటి దళం శత్రువు రెండుప్రక్కలా అలుముకున్నది. అనుకున్న ప్రకారం ఒక్కసారిగా కాల్పులు జరిగాయి. ఇద్దరు శత్రువులు నేలకొరిగారు. మిగతావారు పిక్కబలం జూపారు. ఇంతలోనే వెనక దిక్కుగా వెళ్ళినదళం పోలీసులు తోలుకొస్తున్న బండిని స్వాధీనం చేసుకుంది. బండినిండా ఆహారపదార్థాలు వంటసామగ్రి దొరికాయి.

నైజాంకి దినదిన గండం

శత్రువుపై దళం ప్రతిరోజూ కొత్త పద్ధతులలో ఎదురు దెబ్బతీస్తుంది. దళం గ్రామదళాల సహాయంతో ప్రత్యేకించి రహదార్లను శత్రువుకి ఉపయోగపడకుండా జేచూస్తుంది.ప్రభుత్వంమరమ్మతులు చేసిన అనుక్షణంలోనే తిరిగి ఆ రహదారి పనికి రాకుండా చేయడం జరుగుతుంది. ఒకసారి ఒక రోడ్డు మరమ్మతుకు గాను ఒక లారీ నిండా గుండా మూకతో పోలీసులు బయలు దేరారు. ఆవార్త ముందుగానే దళానికి చేరింది రోడ్డుమీద మాటు పెట్టారు. గొయ్యిత్రొవ్వి పైన ఆకులతో కప్పారు. లారీ సరాసరి గోతి దగ్గర ఒక పెద్ద కుదుపుతో ఆగి పోయింది వెంటనే దళ సభ్యులు డ్రైవరుపైన పోలీసుల పైన నిప్పుల వర్షం కురిపించారు. గుండు దెబ్బకు డ్రైవరున పద్దానుగురు మరణించారు. పద్దానుగురికి రైఫిళ్లు. ఎంతో మందుగుండు సామాగ్రి దళానికి చిక్కింది.

ఈలాగే ప్రతినిత్యం దళసభ్యులు నాజీ నైజాం సైన్యానికి వ్యతిరేకంగా, వారి ప్రజలను, ఆస్థిపాస్థులను, వారు కొత్తగా సాధించుకున్న వ్యవసాయ సంస్కరణలను కాపాడుకుంటున్నారు.

దళం ప్రజలది. కాని ప్రజలను పీల్చుకుతిని అది బ్రతుకదు. దానికి ప్రత్యేకంగా ఆహారనిల్వలు ఉంటాయి. విరాళాల ద్వారా డబ్బుకూడా వస్తుంది. నైజాం చెప్పులుమోసే దుండగీంద్ర వద్దనుంచి, ప్రజల రక్తంపీల్చే దేశముఖు, జాగీర్దారుల నుంచి లాక్కున్న పదార్థాలు దళానికి ఎంతో ఉపయోగిస్తాయి.

గ్రామగ్రామాన దళం జైత్రయాత్ర చేస్తూంటే, స్త్రీలు పిల్లలు ముదుసలులు అప్యాయంగా జయ జయ ధ్వానాలు చేస్తూ ఆదరిస్తారు. వారిగ్రామంలో కనీసం ఒకపూట అయినా బసచేయమని కోరతారు. బలవంత పెడ్తారు. అయినా దళం తన కార్యక్రమాన్ని మార్చుకోలేదు: ఎంతో కష్టంమీద వారికర్తవ్యాన్ని నచ్చచెప్పి ముందుకుపోతారు. నడుస్తున్న దళానికి ప్రజలుమజ్జిగ దాహంఇచ్చివారుసుహృదయతను చాటుతారు.

జైత్రయాత్రలో ఒక గ్రామం వెళ్ళాం ఆరోజు పండుగదినం. పెద్ద బహిరంగ సభ జరిగింది. దళంలో బాగా మాట్లాడే వక్త ప్రజలుసాధించినవిజయాలను గురించి, వ్యవసాయ సంస్కరణలను గురించి ఉపన్యసించి, దళంలో చేరమని ఆహ్వానించాడు. అక్కడున్న

(మిగతా ప్రక్కపేజీలో)

యువకులంతా దళసభ్యుని గౌరవం పొందేందుకు ముందుకు వచ్చారు. కాని అందరినీ చేర్చుకోటం అసంభవమైన విషయం. కొద్దిరోజుల తర్వాత నైజాం రజాకార్లు వచ్చి ఆ గ్రామస్తులలో ఇద్దరిని గెరిల్లాలకు అతిథ్యమిచ్చారని కాల్చిచంపారు. గ్రామమంతా నిశ్శబ్దం ప్రతిధ్వనించింది. దళం గ్రామానికి చేరింది. నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ "నైజాం నాజీని ఉరితీయాలి" అనే నినాదం దళాన్ని ఆహ్వానించింది. "ఒక వీరుని ప్రాణికి పదిమంది ద్రోహులబలి" "సంఘం జిందాబాద్" "దళానికి జై" అని గ్రామం మారు మ్రోగింది.

ప్రతి యువకుడూ గెరిల్లాయే

400—500 లుగా శత్రుమూకలు ఒక్కసారిగా నాలుగయిదు గ్రామాల్ని చుట్టుముట్టి గెరిల్లాలకోసం గాలిస్తారు. దళసభ్యులు, గ్రామాలలోని యువకులలో ఒక్కరుకూడా కంటపడరు. నైజాము నరకాసురిని కళ్లకి ప్రతి తెలంగాణా యువతీ సత్యభామ; మతి విభ్రమ రజాకార్లకు ప్రతిబాలుడు అభిమన్యుడుగా అవుపిస్తాడు. మెదడులేని గూండా మూకలకు ప్రతి అంగుళం కంటకమయం. ప్రతి ఒక్కరూ గెరిల్లాయే.

ఎంత వెదికినా ఈ సైన్యాలు సాయంత్రానికి గ్రామాల్ని వదిలెయ్యాల్సిందే. భేతాళ పంచకం వారు పఠించినా గెరిల్లాదళాల చేతులలో వారికి మృత్యువు తప్పదు.

శత్రువుపై యెదురుదెబ్బ తీయడంలో క్షమలేదు: ప్రతీకారం ప్రతివాని హృదయంలోను అగ్నిజ్వాలగా లేచి మానవరక్త గోళాల్ని కరిగి ఉక్కుమనుష్యులుగా పోత పోసింది. వారి ప్రతీకారం కరుడుగట్టిన శత్రుమూకలను చీల్చి చెండాడుతుంది. ఒకసారి దాడిచేయటానికి వచ్చిన రజాకార్లు పదిమంది గెరిల్లా వుచ్చులో పడ్డారు. వారికి యేమిశిక్ష వెయ్యాలి అని ప్రశ్న వచ్చింది. ప్రజలు ఏకగ్రీవంగా మరణశిక్ష విధించారు. గుండు దెబ్బకు వారిని బలిచేశారు. అయినా ప్రజలకు సంతృప్తి కలగలేదు. 'మందు గుండు వృధా' ఇది వారి అసంతృప్తి ఈ మారు వారి శత్రువుకు వురి. అప్పుడే ప్రజకి సంతృప్తి. ఇది ప్రతీకారవాంఛ. వారి పురోగమ వ్యవస్థ రక్షణ.

ష్టచేయ తల్చుకుంటే, మాకోసం, మా ప్రజలకోసం, విశాలాంధ్రకోసం, వ్యవసాయక విప్లవ రక్షణకోసం, దున్నేవానికే భూమి అన్న ఫలితార్థంకోసం, మేంపోరాటానికి వెనుకంజ వేయం." అన్నాడు.

రక్తగోళాల ఉక్కు మనుష్యులు

నేను గెరిల్లాలతో, రైతులతో మాట్లాడాను. స్టేటుకాంగ్రెసు పోరాటువిచ్ఛిన్నానికి దారితీస్తోంది. దేశముఖులు ఖాదీ టోపీలు పెట్టి, ఆ ముసుగుతో కాంగ్రెసు వలంటీర్ల పేరున రౌడీబలగం తయారుచేసి ప్రజలను తిరిగి దోచుకోటానికి తయారవుతున్నారు. పైపెచ్చు కొంతిమంది కాంగ్రెసు నాయకులు ఆజలగలను నిజమైన దేశభక్తులుగా కాంగ్రెసు నాయకులుగా ప్రచారం చేయటం తలవంపులు. మద్రాసు పోలీసులు ప్రజాసేవకులను వేటాడుటలో నైజాంపోలీసులకు సాయంచేయడం వారికి తెలుసు. ఈ విషయాలన్నీ వారిహృదయాలలో తీరని వ్యధను అసహ్యతను కలిగిస్తున్నాయి. వాటినిపోగొట్టటం అంత తేలిక విషయంకాదు:

నెహ్రూ సైన్యాలువస్తే!

ఇండియన్ డొమినియన్ సైన్యాలు నైజాంపై దాడిచేస్తే మీరేం చేస్తారని ఒక గెరిల్లావీరుని అడిగాను. అతడు, "వస్తే ఆ అదునులోనే నైజాం పై ఆఖరిదెబ్బతీస్తాం: హైద్రాబాద్ ప్రజల స్వతంత్ర పోరాటంలో నెహ్రూకు అండగానిలుస్తాం. కాని నెహ్రూ సైన్యాలు తిరిగిదేశముఖులనుజాగీర్దారులను తెచ్చిమానెత్తిన పెట్టి భూస్వామ్య విధానాన్ని ప్రతి

గెరిల్లానాయకుడు యధాతథపు ఒడంబడిక విషఫలితాల్ని చూపించాడు. సరిహద్దులలో శిబిరాలు నడపటం అసాధ్యమయిందన్నాడు. తిరిగి ఆ మాదిరి ఒడంబడిక జరిగితే ఈ మారు రెండువైపులా శత్రువులు మాపైకి రావచ్చు. ఆ సంగతి మాకు తెలుసు. అయినా నిజంకోసం, న్యాయంకోసం, ధర్మంకోసం మేం నిలబడి పోరాడుతాం, అన్నాడు.

తెలంగాణ అజేయం నవ్యభారతానికి నాంది

ఏది ఏమయినా, ఎన్ని రాజీ సంప్రదింపులు జరిగినా, తెలంగాణ తన కర్తవ్యాన్ని విస్మరించదు. నాజీ నైజాంపై బడి చావుదెబ్బ తీసేదాకా దాని కర్తవ్యాన్ని పాలిస్తుంది. కొద్దిమంది కమ్యూనిస్టులవల్ల తేబడ్డ అల్లరికాదది. కమ్యూనిస్టుల సహాయంతో, యువక నాయకత్వముతో రైతు యువకులు వారి స్వప్నగత వ్యవసాయిక విప్లవాన్ని సాధించేందుకు సైనికులవుతున్నారు.

నిత్యం పోరాటాల విరామంతో లేక పోయినా ప్రజల నిత్యజీవితం మామూలుగా జరుగుతోంది. నవ్యభారతావనికి నాంది తెలంగాణా. తెలంగాణ అజేయం. తెలంగాణులమరులు.

బుక్కపట్టణంలో 144 సెక్షన్ ధిక్కరించారనే నేరంక్రింద రాము, వెంకటప్పగార్లను అరెస్టుచేశారు. వెంకటప్పగారిమీద సెక్యూరిటీ కేసు పెట్టి బెయిల్ మీద విడుదల చేశారు. రామునిడిటెన్యూగ తీసుకపోయారు.

రామయ్య, మోహన్‌దాస్ గార్లను అరెస్టు చేశారు. తమిరిశ గ్రామంపై రెండుసార్లు దాడ చేశారట. యలమంచిలి కృష్ణమూర్తి, డాక్టరు పెండ్యాల వెంకటసుబ్బయ్య, పొట్లూరి కేశవరావుగార్లను అరెస్టుచేసి సబ్ జైలులో

రక్తముతో తడిసిపోయినవి. ఆ కాత్రమేడ్స్ దెబ్బలతో బాధపడుతున్నా వారిని పోస్టాఫీసుస్టేషనుకు నడిపించి తీసుకువెళ్ళారు.

రాజకీయ ఖైదీల దురవస్థలు

రాజమండ్రిలో రాజకీయ ఖైదీలను క్రిమినలు ఖైదీలమాదిరిగా నికృష్టంగా చూస్తున్నారు. రోజుకు 8 ఔన్సుల బియ్యం 2 ఔ జొన్న జావ 2 ఔ పప్పు, దుంపలు 3 ఔ మజ్జిగ యిస్తున్నారు. ఇప్పుడు బియ్యం యిస్తున్నారు. కేవలం చాలీచాలకుండా యిస్తున్నారు. వీటికి అసమ్మతిగా 15 వ తేదీనుండి సోషలిస్టులు-కమ్యూనిస్టులు కలసి సుమారు 70 మంది జొన్న జావ తీసుకోవడం మాని వేశారు. జైలు సూపరింటెండెంటు కొంతవత్తిడి తెచ్చిన మీదట పత్రికలు పండ్లు స్వంతడబ్బు మీద కొనుక్కోవడానికి అనుమతించాడు. జైలు అధికారులు వెంటనే వారి కోర్కెలు అంగీకరించాలి.

జగ్గయ్యపేట జైలులో ఒక్కొక్కగదిలో 10 నుండి 20 వరకు ఖైదీల నుంచుతున్నారు. గదులలో గాలి రాక నిద్రలేక ఖైదీలు అవస్థపడుతున్నారు. లెట్రిను సౌకర్యాలు చాలా హీనంగా వున్నాయి. వారానికొక సారైనా స్నానము చేయుటకు సౌకర్యాలు యివ్వాలి. కాని ఖైదీలను బయటకు తీసి ఒక్క అరగంట అవక ముందే వారిని తిరిగి లాకప్‌లో వేస్తున్నారు. ఈ కొద్ది కాలంలో ఖైదీలు కాలకృత్యాలు తీర్చుకోవడం సాధ్యపడదు. ఆరోగ్యమైన భోజనం యివ్వక పోవడం వల్ల ఖైదీలకు కడుపు నొప్పి జ్వరము మొదలైనవి వస్తున్నవట. దానికితోడు వైద్య సహాయం శూన్యం. డాక్టరువస్తే రనిలలో తిరిగి వెడతాడు. అందువల్ల ఖైదీలకు తమకష్టాలు చెప్పుకునే వ్యవధి వుండటంలేదు. ఒకవేళ డాక్టరుగారు ఖైదీని హాస్పటల్లో చేర్చమని చెబితే మాకు తగిన

లాఠీలకు కళ్ళు లేవు —

తూర్పుగోదావరి జిల్లాలో రాజమండ్రిలో ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులైన దుంగల అప్పలస్వామిగారిని, తమ్మలావ యువజన సంఘాధ్యక్షులైన పెంటపాటి సింహాద్రి గారిని, జిల్లా రైతునాయకులైన వి. బి. కృష్ణారావు గారిని అరెస్టుచేశారు. రాజమండ్రిలో 300 మంది రిజర్వుపోలీసులు కార్మికులపై యిండ్లపై దాడిచేశారు. స్థానిక కాంగ్రెసువారు యిచ్చిన లిస్టుల సాయంతో 52 మందిని అరెస్టుచేశారు. ములమండ, ఏడిద గ్రామాలపై 17 వ తారీఖున దాడిచేసి 10 మందిని అరెస్టు చేశారు.

*　　*　　*

16–6–48 న తిరువూరుతాలూకా, కొమిర గ్రామంలో వేములపల్లి వెంకటేశ్వర్లు గారిని అరెస్టు చేశారు! ఇంకా కొంతమందిమీద కొమిర మునసబు దొంగ కేసుపెట్టినట్లు తెలుస్తోంది.

*　　*　　*

కైకలూరు తాలూకా వడాలి గ్రామంపై 100 మంది రిజర్వు దాడిచేసి 25 మందిని విపరీతంగా కొట్టారు. కమ్యూనిస్టుపార్టీ ముఖ్యుల యిండ్లు సోదాలుచేసి ఫొటోలు, జెండాలు, పుస్తకాలు తగులబెట్టారు. గ్రామ మునసబు యింకా కొంతమంది మీద దొంగ రిపోర్టులు యిస్తున్నట్లు తెలుస్తున్నది.

*　　*　　*

బందరు టౌనులో పీపుల్సు బుక్ డిపోపై దాడిచేసి పీపుల్సు బుక్ డిపో బోర్డు, జెండాలు పుస్తకాలుకొన్ని పోలీసులు తీసుకపోయారు. బి. రామన్నగారి అత్తవారి యిల్లు; షేక్ ఖాసింగార్ల యిళ్ళు సోదా చేశారు.

*　　*　　*

గుడివాడతాలూకా తుమ్మలపల్లిపై దాడి చేసి ఏలూరు టౌన్ కమ్యూనిస్టు కార్యదర్శి అయిన నర్రా ఆంజనేయులుగారిని, కొల్లి

పెట్టారు. జొన్నపాడులో సీతారామ కోటిరెడ్డి, రామకృష్ణయ్య, వల్లభనేని భాస్కరరావు, మాచిరెడ్డిగార్లను అరెస్టు చేశారు.

*　　*　　*

18–6–48 న పిఠాపురం పోలీసు సర్కిల్ ఆధ్వర్యాన పోలీసులు చేబ్రోలులో సోదాలు జరిపారు. గోమరం శేషాచార్యులు, ఆర్. రంగాచార్యులు, కె. లోవరాజుగార్ల యిండ్లు సోదాలు చేశారు. తాళాలు బ్రద్దలుకొట్టి అటకులు, మిద్దెలు గాలించారు. ఎవరూ దొరకలేదు "రష్యన్ పాయస్టోరీస్" అనే పుస్తకాన్ని కొన్ని సర్క్యులర్లను క్షౌరపు పెట్టును పోలీసులు తీసుకువెళ్ళారు.

*　　*　　*

ఆంధ్ర ప్రజానాట్యమండలి సభ్యుడైన మాచినేని వెంకటేశ్వరరావుగారిని కీసర అనే చోట వీరులపాడు ధనికభూస్వామియైన అడుసుమిల్లి హనుమంతరావు పోలీసులకు అప్పగించాడు. ఈయనగారితోపాటు దుగ్గిరాలపాడు వాస్తవ్యులైన మరొకరినికూడా అరెస్టుచేశారు.

*　　*　　*

9-6-48న అప్పాపురము ప్రాజెక్టుప్రాంతానికై బయలుదేరి వెడుతున్న గుంటూరుజిల్లా యువజన ఫెడరేషన్ అధ్యక్షులైన యంపరాల నాగేశ్వరరావుగారిని, రైతుసంఘ కార్యదర్శి యైన సిద్దయ్య, విద్యార్థి నాయకుడైన పి. నాసరయ్యగార్లను పాండ్రపాడు సమీ

అధికారానికి చెవులు లేవు

పాన జూపూడి, గోళ్ళమూడిపాడు గ్రామాలకు చెందిన 100 మంది కాంగ్రెసువాదులు, 50 మంది రిజర్వుపోలీసులు చుట్టుముట్టి క్రూరంగా కొట్టారు. నాసరయ్యగారి చీలమండ విరిగిపోయిందట. సిద్దయ్యగారి గుడ్డలు

సిబ్బంది లేదు. గనుక ఖైదీని జైల్లోనే వుంచాలని అధికారులు అంటున్నారట. తమకుకనీస సౌకర్యాలు కలుగ చేయాలని జైలు దుర్భర పరిస్థితులకు వ్యతిరేకంగా ముగ్గురు ఖైదీలు నిరసన వ్రతం కూడా చేశారు.

అటూ - ఇటూ

మాతృభాషలో విద్యాబోధన

బొంబాయి రాష్ట్రంలోని స్కూళ్లలో విద్యాబోధన ప్రాంతీయ భాషలలోనే గాక మాతృభాషలందుకూడ జరపడానికిబొంబాయి ప్రభుత్వం యేర్పాట్లుచేయ సంకల్పించింది. ప్రాథమిక పాఠశాలలలో ప్రాంతీయ భాష యందు విద్య గరపబడుతుంది. కాని యితర భాషలు మాతృభాషగాగల విద్యార్థులు తగినంతమంది వుండి వారు కోరేటట్లయితే వారి మాతృభాషలో వారికి విద్యగరపడానికి బొంబాయి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇందువలన బొంబాయి రాష్ట్రంలోని ప్రాంతీయ భాషలు కాక యితరభాషలు మాతృభాషగాగలిగి బొంబాయికి వలసవచ్చిన విద్యార్థులకు సౌకర్యం లభ్యమవుతుంది.

మెడికల్ విద్యార్థుల విజయం

కలకత్తా యూనివర్శిటీ మెడికల్ విద్యార్థులు తమ పరీక్షలను కొంతకాలం వరకు వాయిదా వేయవలసిందిగా యూనివర్శిటీ అధికారులను కోరారు. కాని యూనివర్సిటీ అధికారులు పెడచెవిని బెట్టారు. విద్యార్థులు తమ కోర్కెలను సాధించుకునేందుకు కార్యాచరణకు పూనుకున్నారు. జూన్ 11వ తేదీనుండి 9 మంది విద్యార్థులు నిరశనవ్రతం ప్రారంభించారు. ఒక కార్యాచరణ సంఘాన్ని నిర్మించుకున్నారు. 19వ తేదీన సిండికేటు, వైస్ ఛాన్సలర్ వైఖరియెడ అసమ్మతి తెలుపుతూ వైస్‌ఛాన్సలర్ యింటిముందు బైఠాయింపు సమ్మె చేశారు. సిండికేటు సమావేశం జరిగే చోటకూడ బైఠాయింపు సమ్మె చేశారు. అంతట పోలీసుబలగం రప్పించబడింది. వందమందిని అరెస్టు చేశారు. లాఠీలు, భాష్ప వాయువులు వుపయోగించబడ్డాయి. అయినా విద్యార్థులు చలించలేదు. అకుంఠిత దీక్షతో ఐక్యంగా పోరాటాన్ని కొనసాగించారు. యూనివర్శిటీ అధికారులు లొంగిరాక తప్పలేదు. నవంబరువరకు పరీక్షలను వాయిదా వేస్తూ యూనివర్శిటీ సిండికేటు నిర్ణయించింది. విజయం లభించినందువల్ల నిరశనవ్రతం సమ్మె విరమించబడ్డాయి.

ఆత్మకూరుతాలూకా యువజన మహాసభ

యువకులను దురలవాట్లనుండి మరల్చి వారి శారీరక, విజ్ఞానాభివృద్ధికై ఆత్మకూరుతాలూకా యువజనసంఘం 1942 నుండి కృషిచేస్తూ వచ్చింది. జూన్ 20వ తేదీన ఆత్మకూరు తాలూకా రెండవ యువజనమహాసభ ప్రారంభమయింది. ఉదయం 6½ గంటలకు ప్రభాతభేరీ మ్రోగింది. 8 గంటలనుండి 11 గంటలవరకు ఆటల పోటీలు జరిగాయి. మొత్తం10దళాలు పోటీలలో పాల్గొన్నాయి. మధ్యాహ్నం 3 గంటలకు ప్రతినిధుల సభ యం. డి. ఇస్మాయిల్ గారి అధ్యక్షతను సమావేశమయింది. 24 మంది ప్రతినిధులు, 104 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. సభలో హైద్రాబాదుమీద, నిర్బంధ విధానంమీద యింకా అనేక సమస్యలపై తీర్మానాలు చేయబడ్డవి. సాయంత్రం 4½ గంటలకు వాగ్వివాద పోటీలు జరిగాయి. నూతన కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి. సాయంత్రం 5½ గంటలకు నిర్బంధ వ్యతిరేక ప్రదర్శనం ప్రారంభమయింది. 250 మంది యీ ప్రదర్శనంలో పాల్గొన్నారు. 'ప్రభుత్వ నిర్బంధ విధానం నశించాలి', 'పోలీసుజులుం నశించాలి' 'ప్రజా సేవకులను పట్టించే ద్రోహులు నశించాలి' 'ప్రజా సేవకులను విడుదల చేయాలి' 'అందరికీ తిండి గుడ్డ ప్రభుత్వం యివ్వాలంటూ' నినాదాలు చేసుకుంటూ ఊరేగింపు పోలీసుసేటను మీదుగా బయలుదేరి వెళ్ళింది. భోజనానంతరం రాత్రి 9 గంటలకు బహిరంగ సభ ప్రారంభమయింది. ఇస్మాయిల్ గారు అధ్యక్షత వహించారు. నెల్లూరుజిల్లా యువజననాయకులైన శేషాద్రి గారు ప్రభుత్వ నిర్బంధవిధానాన్ని ఎదుర్కోడానికి యువకులు ఐక్యసంఘటనయే ముఖ్యమార్గమని వుద్బోధించారు - సభ జయప్రదంగా ముగిసింది.

(7వ పేజీ తరువాయి)

రూర్ బొగ్గుపరిశ్రమను అభివృద్ధిచేసి రష్యా వ్యతిరేక యుద్ధకేంద్రంగా చేయాలని చూస్తున్నారు.

ఈ పరిస్థితులలో పశ్చిమభాగంలో వ్యవసాయం తిరిగి కోలుకో లేకపోతోంది. ఈ సామ్రాజ్యవిధానమే, జర్మనీలో తిరిగి పెట్టుబడిదారీ వ్యవస్థనుస్థిరంచేయాలనే ఈ దురాక్రమణదారీ విధానమే ఆర్థికంగా జర్మన్ ప్రజలను దురవస్థలపాలు చేస్తోంది.

ఆంగ్లో-అమెరికన్ కుట్రదార్లు ఎంతచేసినా తూర్పు జర్మనీని చూసి పశ్చిమ జర్మనీకూడా తమ కాళ్లపై నిలబడాలని ప్రయత్నంచేస్తోంది. ఐక్య జర్మనీ ఉండాలని జర్మన్ ప్రజలు వాంఛిస్తున్నారు. ఐక్య జర్మనీ అయితే ఆంగ్లో అమెరికన్‌లకి తిలలనీళ్లేగతి. దాంతో తూర్పుగాలి పశ్చిమానికి రాకుండా పశ్చిమ జర్మనీకి ప్రత్యేక ప్రభుత్వం ఏర్పర్చాలని ప్రయత్నాలారంభించారు.

రూర్ బొగ్గుగనులు

రూర్‌లో బొగ్గు పరిశ్రమ అభివృద్ధికి పరాయిదేశాల పెట్టుబడులు ఆహ్వానింపబడ్డాయి. ఈ విషయంలో, క్రితసంవత్సరం జర్మన్ పరిశ్రమ ఉద్ధారణకు 200 లక్షలు డాలర్లు పెట్టుబడిపెట్టి అమెరికన్ పెట్టుబడిదార్లు పరిశ్రమలను హస్తగతం చేసుకున్న విషయం జ్ఞాపకముంచుకుంటే పరాయి పెట్టుబడులంటే ఏమిటో తేలికగా అర్థమవుతుంది.

తూర్పు జర్మనీ సవ్యంగా ప్రజాతంత్రప్రభుత్వంతో చురుకుగా పురోగమిస్తున్నది. రెండు శతాబ్దాలనుంచీ పీడించుకుతింటున్న భూస్వామ్య విధానం నుంచి బయటపడి ప్రజాతంత్ర సోషలిజంపై పురోగమిస్తున్నది. పశ్చిమ జర్మనీ ఆంగ్లో అమెరికన్ దురాక్రమణదారులసహాయంతో హిట్లరుతొత్తుల అధికార స్వీకరణలో నలిగి నశిస్తున్న జర్మనీ.

ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్య వాదులు కనీసం పశ్చిమ భాగమైనా తమ చేతిలో ఉంచుకొని రష్యామీద యుద్ధానికి ఒక రంగస్థలంగా ఉపయోగించుకోవాలని ఇంత తాపత్రయ పడ్డా జర్మన్ ప్రజలు ఐక్యజర్మనీ నినాదంతో పురోగమిస్తున్నారు. దురాక్రమణ దారుల కుటిల ప్రయత్నాలను భగ్నం చేసేందుకు తీవ్ర కృషి చేస్తున్నారు. ప్రపంచ అభ్యుదయ శక్తుల సాయంతో ఐక్య జర్మనీ నినాదంతో జర్మన్ ప్రజలు వారి భవిష్యత్తుపై చేసే పోరాటమే ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదుల కుటిల ప్రయత్నాలను జర్మనీలో భగ్నం చేయగలదు.

(16వ పేజీ తరువాయి)

చేరారు. ఒక తల్లి చిన్నబిడ్డను ఎత్తుకొని ఆ చిత్రహింసలో పాల్గొంది. నాకు బాగా జ్ఞాపకం. పాపం ఆ త్రాటికి వేళ్ళాడుతూన్న నృత్యం చేస్తున్న ఆ నల్లశరీరం - ఆ రంగుజాతి వాని శరీరం ఇప్పటికీ నా కళ్ళకు కనిపిస్తోంది."

ఇది అమెరికాలో ప్రజాతంత్రం. నాటకంలో అనేకఘట్టాలలో ఈప్రజా తంత్రలోపభూయిష్టం అగుపిస్తుంది. నీగ్రో జనశక్తికి తలక్రిందైకూడా విషపురుగు ఓటమి అంగీకరించదు. 'పైగా నేను ఒంట్రివాణ్ణికాదు. ఇక్కడ ఆయుధాలు ధరించిన అనేకులు వేచియున్నారు. నేను వారికప్పుడే డబ్బుయిచ్చే వచ్చాను. నేను నామిత్రమండలిని కలుస్తాను.'

ఇది అమెరికా ప్రజాతంత్ర రక్షణ నాటకంచూస్తోంటే మనకి కనిపించేది. తెల్లజాతి యుద్ధం నల్లజాతులపైన, ల్లజాతుల ఆత్మరక్షణ సంస్కృతి రక్షణలపైన అమెరికాలోని నీగ్రో వ్యతిరేకులే ప్రపంచ అభ్యుదయ వ్యతిరేకులు. వారే చైనాలో గ్రీసులో ఏటంబాంబు ఫాక్టరీలో వాషింగ్టన్ అధికార పాఠంపై కనిపిస్తారు. పని చేస్తున్నారు. వారే ప్రజలపై యుద్ధాన్ని ప్రకటించారు. ఇప్పుడు ప్రజలు వారిపై యుద్ధాన్ని ప్రకటించారు. ప్రజా రథమిక ఆగదు.

నాటకాన్ని చూస్తూంటే, అమెరికా 'ప్రజాతంత్రవాదులు' ఈ నాటక ప్రదర్శనమంటే ఎందుకు భయపడుతున్నారో తేలిగ్గా అర్థమవుతుంది. ఈ నాటకం 'ప్రజాతంత్రం' అని అరిచే అమెరికా దురాక్రమణ తత్వాన్ని బట్టబయలు చేస్తుంది. మనదేశంలో కులమత కక్షలను మించి అమెరికాలో జాత్యహంకారం ప్రబలంగా ఉందని నిరూపిస్తుంది. అయితే అంతమాత్రంచేత మనంతప్పుదోవ పట్టకూడదు. ఆ విషపూరిత అసహ్యభావం అమెరికాలో కాదు. మనదేశంలోకూడా ఉంది. ఒక హరిజనబాలుడు భావిలో నీళ్ళుతోడి అపవిత్రం చేశాడని వాడిని ఈమధ్యనే హత్య చేసిన బ్రాహ్మణునిలోనున్నది ఈ వేరుపురుగే. ఈ వేరుపురుగే అనేకమంది ముస్లిములలో ఉంది. అదే హిందువుల హత్యకు దారి తీస్తోంది. నాటకంలో చెప్పినట్లు చిత్రహింసలను చూచి నవ్వేలాంటి స్త్రీలు అనేకమంది మనకి పంజాబు దురంతాలలో కనిపించారు. తెల్ల విషపురుగు జిమ్‌క్రోలాగే అనేకమంది హిందూ ముస్లిం పెట్టుబడిదారులు డబ్బిచ్చి మానవహంతక దళాలను పోషించారు. యీ రోజుకీ ఇండియా పాకిస్థాన్‌లమధ్య విషపూరిత అసహ్యవాతావరణాన్ని కలుగ చేస్తున్నారు.

"నాటకంలో నీగ్రోయువకుడు "మానవులు వారి విజ్ఞానాన్ని ఉపయోగించుకొనేందుకు యితరులకు విశదీకరించుకొనేందుకు ఆత్మరక్షణ చేసుకునేందుకు హక్కు కలిగి వున్నాడు. నాకు తెలిసిన దింతే." అన్న మాటలు యీరోజున ఇండియాలో జైళ్ళలో, విచారణ లేకుండా నేరమేమిటో తెలియకుండానే, బంధింపబడ్డ అసంఖ్యాక ఖైదీలు ప్రతిధ్వనిస్తున్నారు.

"మానవులు ఆత్మరక్షణ చేసుకునేందుకు - ఇతరులకు విశదీకరించుకునేందుకువిజ్ఞానాన్ని వుపయోగించుకునేందుకుహక్కు కలిగివున్నారుకాని కమ్యూనిస్టులు...! ఫార్వర్డ్ బ్లాకిస్టులు...! కార్మికనాయకులు...! రైతునాయకులు...! రాజకీయంగా కాంగ్రెసును వ్యతిరేకించిన ప్రతి ఒక్కరికీ...! ఈ హక్కు...?

అమెరికాలో వలెనే ఇండియాలో కూడా సాంఘిక అసమానత్వం అసహ్యం - నిరసన భావం వేరు పురుగులులా మనల్ని దొలిచి వేస్తున్నాయి. నాటక రచయితలు చెప్పినట్లు ఈ వేరు పురుగులు చాలా లోపలికి ప్రాకాయి. వాటిని పరిపారేశేటందుకు మన ప్రతి నెత్తురుచుక్కా ఓడ్చవలసి రావచ్చు॥

("లాస్ట్ పేజి" నుండి)

(4వ పేజీ తరువాయి)

తప్పత్రాగించినట్లుంది. ఈ త్రోవే సరియైనది అవుతే మనం రజ్వీని విమర్శించటం ఎందుకు? ఆదృష్టిలో నాథూరాం గాడ్సే, (గాంధీజీ హంతకుడు) చేసినదాంట్లో తప్పేమిటి? అసలు కమ్యూనిష్టులు చేసిన తప్పేమిటి? వారు బలంగా వుండటమేనా? మీ కళ్ళకు గాంధీ స్మారకనిధి వసూలుచెయ్యటం ఒక పిచ్చివాని పనిగా కనిపిస్తోందా?

లేదు. అది మన విధానంకాదు. కమ్యూనిష్టులను అణచటానికి ఏదైన కారణముంటే, అది యిటువంటి నీచమైన కారణంగా వుండకూడదు. ఇంతకన్నా ఉచ్చమైన కారణ హేతు వుండాలి.

మాతృభూమి' మే 24

ఆఫీసు మార్పు

ఉత్తర ప్రత్యుత్తరాలు, M. O. లు, ఈ క్రింది చిరునామాకు పంపాలి. బెజవాడ బ్రాంచి ఆఫీసు ఇప్పుడు లేదని గమనించగోరుతాం.

నవయుగ,
బ్రాడీపేట,
గుంటూరు.

(3 వ పేజీ తరువాయి)

లంగా నిలబడింది. మనచూపు గవర్నర్ జనరల్ పాదాలవైపుకాదు ఉండాల్సింది- తెలంగాణావీరుల సమరోత్సాహంవైపు;

కాసింరజ్వీ ప్లానును భగ్నపర్చాలంటే ప్రజలను పోరాటంలో నడపాలి. విప్లవ శక్తులన్నీ ఐక్యమయి ప్రజలను సాయుధులను చేయాలి. దీనికోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలి. ప్రతిసంఘం పనిచేయాలి. యూనియన్ నాయకత్వం రాజీధోరణి వొదిలి ప్రజలమార్గంలో నడిచేటట్లు చేయాలి. నైజాం ప్రజలకు ఆయుధాలు ఇవ్వడంద్వారానే నిజాం సమస్య పరిష్కారమవుతుంది. విప్లవశక్తుల ఐక్య నాయకత్వం సంపూర్ణవిజయం సాధిస్తుంది.

పైశాచిక నృత్యం

రచన:

★ గోపాలం ★

శాంతి, రక్షణ స్వతంత్రాల్పేరిట
సాగుతోంది పైశాచిక నృత్యం
ప్రజాభిమానము
చూరగొనలేని
అసమర్థపు, ధన
వర్గ ప్రభుత్వపు
అంతిమ
వికటాట్టహాస,
పదఘట్టన
పీడితజన హృదయంపై... శాం
బంగరుతల్లిని
అమెరికా డాలరు
రాక్షసి కాళ్ళకు
మ్రొక్కించారోయ్,
అమ్మను డాలరు
కమ్మేశారోయ్
మూగపోయింది
భారతాంబ, జన
యిత్రి గొంతు, నులి
మారు రాక్షసులు,
తాతా బిర్లా బడితొత్తుల, భ
స్మాసుర హస్తం పాలిస్తోన్నది...
"ధాన్యసేకరణ"
పేరుతో రైతుల
రక్తసేకరణ
చేస్తున్నారు!
అధికోత్పత్తిని
అరచుచు కార్మిక
రుధిరపు రూకలు
దాస్తున్నారు!
క్షుద్బాధ, నిరు
ద్యోగాలకు, దే
శీయుల బ్రతుకులు
బలియిచ్చారోయ్
రూకలు రాజ్యం చేస్తున్నై! తూ
టాలు తుపాకులు పేల్తున్నై!
ఆస్తికి, మాన
ప్రాణాలకు, మ
ర్యాదకు, మానవత్వానికి
రక్షణలేదీ, రామరాజ్యమున
ఆహా! ఏమి యీ
రామరాజ్య శోభ!
ఏమి యీ స్వతంత్రదేశపు సొంపు
తలకు సంకెళ్లు
నోటికి కళ్ళెం
కాళ్ళు కట్టారు
కళ్ళు కుట్టారు
జనహక్కులు పూజ్యం
"ఫాసిస్టు"ల రాజ్యం!... శాం
కలకత్తా చీకటికొట్టు
జలియన్‌వాలా బాగ్
సమరయోధుల బందిఖానా
భగత్‌సింగు బలిపీఠం
అవుతోంది, దేశం
అయిపోయింది.

ఆంధ్రఅభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి ఇట్లు ప్రకటచేస్తున్నారు:

"మద్రాసు ప్రభుత్వం ప్రజాస్వామిక సూత్రాలను కాలదన్ని, ప్రజల పౌరసత్వ హక్కులపై తీవ్రమైన దాడి సల్పుతున్నది. పోలీసులు గ్రామాలపైబడి ప్రజలపై దారుణ హింసాకాండ సల్పుతున్నారు. అరెస్టులు, లాఠీఛార్జీలు, దోపిడ్లు, స్త్రీల మానభంగాలు నిత్యకృత్యాలయ్యాయి. ప్రజాశక్తి పత్రికను నిషేధించి ప్రెస్సుకు తాళంవేసింది. ప్రజాశక్తి సంపాదకులైన శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావుగారిని, అభ్యుదయ గౌరవ సంపాదకులైన శ్రీ తుమ్మల వెంకట్రామయ్యగారిని అరెస్టు చెయ్యడమే గాకుండా క్రూరంగా హింసించారు. ఈ విధంగా అన్ని తరగతుల ప్రజల ప్రాథమిక హక్కులపై దాడి సల్పడం యెంత సముచితమో ఆలోచించవలసిందని ప్రతి పౌరుని కోరుతున్నాను.

మేము కళావేత్తలుగ, సాహితీపరులుగ దోపిడీలకు, దౌర్జన్యాలకు తావులేని సమాజం నిర్మించబడుతుందని కలలు గన్నాము. కాని ప్రస్తుతం జరుగుతున్న పోలీసురాజ్యాన్ని చూస్తే మాకలలు కల్లలయ్యాయని తేలుతున్నది. ఈ దారుణ నిర్బంధ విధానానికి యికనైనా స్వస్తిచెప్పి ప్రజల పౌరసత్వ హక్కులను కాపాడవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ క్లిష్టపరిస్థితులలో ప్రజల తరఫున నిలబడి ప్రజల హక్కులకొరకు పోరాడవలసిందని ప్రతిరచయితకు విజ్ఞప్తిచేస్తున్నాను"

(జూన్, 16—48)

ఆంధ్రవనిత పాఠకులకు విజ్ఞప్తి

ఆంధ్రవనిత పత్రికకు ప్రెస్సుపేరు మార్పుకు పర్మిషన్‌కోసం అని డా॥ అచ్చమాంబగారిని ఆఫీసుకురమ్మని అరెస్టుచేసి డిటెన్యూగా తీసుకువెళ్ళారు. ఈ పరిస్థితులలో పత్రికను వెంటనే తీసుకురాలేమని విజ్ఞప్తి చేస్తున్నాం.

పాఠకులంతా ప్రభుత్వానికి వెంటనే ప్రెస్సుమార్పుకు పర్మిషన్‌యివ్వాలని ఆందోళన చేయకోర్తాం.

ఏజంట్లందరూ వెంటనే తమ బాకీలను చెల్లించాలి.

మేనేజరు, ఆంధ్రవనిత

చేస్తాడు కాబోలు! పైపెచ్చు 'కాశ్మీరులో షేక్ అబ్దుల్లాకు అధికారం అప్పజెప్పినట్లు హైద్రాబాదులో స్వామీ రామానందతీర్థకు అధికారం అప్పజెప్పాలని' జయప్రకాశ్ సలహానిచ్చాడు. స్వామీ రామానందతీర్థను 'ఎన్నుకోవటంలో' జయప్రకాశ్ పొరపాటు చేయలేదు. ఎందుచేతనంటే ఆయనకూడా తనవలె మాటల్లో పెద్దగా చెప్పగలడు. ఆచరణలో పటేలు అడుగుజాడల్లో తప్పకుండా ఉండగలడు. అయితే ఈ 'ఎన్నిక' ప్రజలందరికీ సమ్మతం కాకపోవచ్చు. అది వేరే విషయం!

సోషలిస్టుపార్టీ రాజకీయాలు క్షుణ్ణంగా తెలిసిన ఏవ్యక్తి అయినా జయప్రకాశ్ యొక్క ఈ అవకతవక విధానానికి ఆశ్చర్యపడడు. ఏమంటే అవకతవక విధానం, అవకాశవాదం జయప్రకాశ్‌కూ ఆయన పార్టీకీ పుట్టుకతోనే వచ్చిన విషయాలు కాబట్టి! కాంగ్రెసు ప్రభుత్వంపట్లా, కమ్యూనిస్టులపట్లా ఆయన అనుసరించిన విధానం పరిశీలించితే ఈ విషయం మరింత స్పష్టంగా బోధపడుతుంది.

కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క విషయంలోకూడా పెట్టుబడిదారీవర్గానికి తప్ప ప్రజలకు అనుకూలంగా చేయలేదని విమర్శించాడు జయప్రకాశ్. "నెహ్రూ పారిశ్రామిక విధానం టాటా బిర్లాల ఆశీర్వచనాలు పొందింది. ఎన్నికల ప్రచారంలో దొంగవ్యాపారులను ఉరితీస్తానన్నాడు నెహ్రూ పండితుడు. కాని ఒక్క దొంగవ్యాపారికూడా ఇంతవరకు ఉరి తీయబడలేదు... ఉత్పత్తి ఎక్కువ చేయండి! అనే నినాదాలు వినబడుతున్నాయి. ధనం పంపకంలో ప్రస్తుత విధానం అమలులో వున్నంతకాలం యీ నినాదంయొక్క అర్థం కార్మికులకు ద్రోహంచేయటం తప్ప మరేమీ కాదు" అని జయప్రకాశ్ ప్రభుత్వాన్ని విమర్శించాడు. ఈ విమర్శ నూటికి నూరుపాళ్ళు సరైందే. కాని జయప్రకాశ్ చెప్పినట్లు 'ఎవరికైనా గీటురాయి వారి మాటలుకాదు; చేతలు'. సోషలిస్టుపార్టీ ఆచరణ ఏమిటి? 'ఉత్పత్తి అధికంచేయాలి అన్న నినాదం' కార్మికులపట్ల ద్రోహం అని ఖండించిన జయప్రకాశ్, కార్మికుల సమ్మెలనుకూడా ఖండించిన విషయం

మిగతా 2 వ పేజీ తరువాయి

భారత కార్మికులంఎలా మరుస్తారు? ప్రస్తుత ఆర్థిక విధానానికి వ్యతిరేకంగా సోషలిస్టుపార్టీ యిచ్చిన కార్యక్రమమేమిటి? 'యీ ఆర్థికవిధానం నాశనంకావాలి!' లంటూ సోషలిజాన్ని కలలుగంటే సోషలిజం రాదుకదా! ఒకప్రక్క ప్రస్తుత ప్రభుత్వం పెట్టుబడిదారీవర్గ ప్రభుత్వం అని విమర్శించుతున్న జయప్రకాశ్ 'ఆపద' లో ప్రభుత్వానికి అండగా నిలపడతామని ప్రకటించుకోవడంలో అర్థమేమిటి? కార్మికులూ, ప్రజలూ తమకోరికలకోసం సంఘటితపడటమే పెట్టుబడిదారీ ప్రభుత్వానికి ప్రమాదం అనే సాధారణమార్కిస్టు సూత్రాన్ని జయప్రకాశ్‌కు గుర్తుచేయాలా? కాబట్టిజయప్రకాశ్ ప్రభుత్వాన్ని ఎంతఘాటుగ విమర్శించినాసమయానికి ఆ పెట్టుబడిదారీ ప్రభుత్వానికి కొమ్ము వేసుకుంటానని హామీ ఇస్తున్నాడన్నమాట!

అంతేకాదు. కమ్యూనిస్టులపట్ల జయప్రకాశ్ వెల్లడించిన అభిప్రాయాలు పీడిత ప్రజలకెంతో ప్రమాదకరమైనవి. కమ్యూనిస్టులతో తమకు మూలసిద్ధాంతాలలో భేదాభిప్రాయాలున్నా అవేమిటంటే 'కమ్యూనిస్టులు హత్యలు, దోపిడీలూ, గృహదహనాలూ స్త్రీలను చెరచటం' మొదలైన దౌర్జన్యాలు చేస్తున్నారట. ఇంత పచ్చి అపనిందలు వేయటానికి సామ్రాజ్యవాదులుకూడా ధైర్యం చేయలేదు. నిజంగా ఈనాడు గోబెల్సు బ్రతికి ఉంటే భారతదేశంలో తనకొక చిన్న తమ్ముడు దొరికినందుకు ఎంత సంతోషించేవాడో! ఇంకా ముందుకుపోయాడు జయప్రకాశ్. తమదేమో ఇండియన్ మార్కు సోషలిజమట. కమ్యూనిస్టులు రష్యన్ ఏజంట్లట. మళ్లీ ఈ జయప్రకాశ్ అదేనోటితో పరిశ్రమలు జాతీయం చేయడానికి అడ్డంకులున్నాయంటున్నాడు నెహ్రూ. రష్యాలోని లెనిన్ కన్నా నెహ్రూ ఎక్కువ కష్టాల నెదుర్కొంటున్నాడా? వాళ్లుసోషలిజం స్థాపించలేదా? అని ప్రశ్నించాడు. నెహ్రూని విమర్శించాలంటే రష్యామంచి ఆదర్శం. కమ్యూనిస్టులను విమర్శించాలంటే ఆరష్యాయే, చెడు ఆదర్శం. భేష్ ద్వేషం గుడ్డితనానికి తల్లిలాంటిది గదూ! అంతేకాదు. జయప్రకాశ్ ప్రజాశాంతి రక్షణ చట్టాల పేరిట. పౌరసత్వ హక్కులన్నిటినీ హరించుతున్న ప్రభుత్వ విధానాన్ని ఖండించాడు. కాని వాటికెక్కువగా బలిఅవుతున్న కమ్యూనిస్టులపై తిరిగి ప్రభుత్వం వేసిన నిందలనేఅంతకన్నా రెండాకులుఎక్కువచదివాడు.

నిష్పక్షపాతంగా జయప్రకాశ్ రాజకీయాలను పరిశీలించిన వారికెవరికైనా ఈ క్రింది ప్రశ్నలు ఉదయించుతాయి.

భారత సోషలిస్టుపార్టీ, సోషలిస్టు మాతృభూమి రష్యాకు వ్యతిరేక శిబిరంలో ఉండి ఏ రకంగా సోషలిజం సాధించుతుంది!

సోషలిజం స్థాపించటానికి కృషిచేస్తున్న కమ్యూనిస్టుపార్టీని శత్రువుగా చూస్తున్నంతకాలం ఒక్క అడుగైనా సోషలిజంవైపు భారతసోషలిస్టులు పురోగమిస్తారా?

పెట్టుబడిదారీ గజేంద్ర మోక్షానికి ఆర్తత్రాణ పరాయణుడిలారక్షణకు పూనుకుంటామంటూ సోషలిస్టులు సాధించే సోషలిజమేనా ఇండియన్ మార్కు సోషలిజం?

కార్మికులలో చీలికలు పెంచుతు, విప్లవ కార్యక్రమాన్ని నీరసపరుస్తూ వున్నంతకాలం సోషలిస్టులమని చెప్పుకునే హక్కు భారత సోషలిస్టుపార్టీ కున్నదా?

బ్యాలటు పెట్టెలద్వారా వచ్చే 'సోషలిజం' రక్తపాతం లేకుండా వచ్చేసిన 'స్వాతంత్ర్యం'కన్నా తేడా ఏమైనా వుంటుందా?

(6 వ పేజీ తరువాయి)

రాజ్యాలకు వ్యతిరేకంగా యుద్ధోన్మాదులైన చేసుకున్న ఒడంబడిక ఫలితమే యీ సైనిక శాసనం. ఫ్రెంచి యువజనులు వియత్‌నామ్ ఫ్రాన్సు బానిసత్వంలో వుండాలని ఆశించడంలేదు. తదనుగుణంగా ఫ్రెంచియువజనులు మిలటరీ సర్వీసును 12 నెలలనుండి 18 నెలలకు పెంచడాన్ని నిరసించుతూ పెద్దఆందోళన సాగించుతున్నారు. దేశాన్ని యుద్ధంలోకి యీడ్చి దేశాన్ని ఆర్థికంగా పతనస్థితికీడ్చవలదని కోరుతున్నారు. మొత్తంమీద ప్రపంచమంతటా యువజనులు యుద్ధాన్ని రెచ్చగొట్టే చర్యలను వ్యతిరేకించుతున్నారుమరోప్రపంచయుద్ధానికై సన్నాహం చేసుకుంటున్న సామ్రాజ్యవాదుల సైనికసమీకరణను వారు వ్యతిరేకించుతున్నారు. యుద్ధవ్యయాన్ని దేశాభివృద్ధికర ప్రణాళికలకు ఖర్చుపెట్టమంటున్నారు. ప్రపంచ శాంతికై ముందుండి పోరాడుతున్నారు.

Regd. No. M. 4826 **NAVAYUGA** As. 3

అమెరికాలో 'తెల్ల' వేరు పురుగులు
మరి ఇండియాలో---?

అహమ్మద్ అబ్బాస్

(1 వ పేజీ తరువాయి)

కాలంనాటి షేక్‌స్పియర్ నాటకాలలో యువకులు సంతృప్తి పడాల్సివచ్చేది. బొంబాయి ప్రజానాట్యమండలి ఇంగ్లీషు శాఖవారు ఆ కొరతను తీరుస్తూ నాలుగు ప్రముఖమైన అభ్యుదయ నాటకాలను ప్రదర్శించారు. ఇప్పుడు జాత్యహంకార వేరుపురుగులను బయటకీడ్చే 'డీప్ ఆఫ్ ది రూట్సు' నాటకాన్ని ప్రదర్శించేరు. తోతోగుప్తా 'ట్రెండ్స్' పత్రిక సంపాదకుడు యుద్ధానంతరం అసంతృప్తి చెంది జాత్యహంకారానికి వ్యతిరేకంగా పోరాటం నడిపే నీగ్రో పాత్రను ప్రశంశనీయంగా నిర్వర్తించారు. అలాగే అమెరికా తెల్ల విషపురుగు అయిన జిమ్‌క్రో మొదలగు వేషదారులందరూ తమ తమ పాత్రలు ధరించినవిగా కాక చూపరులకు అమెరికా వ్యవస్థను రంగంమీద అనుభవనీయంగా నిర్వర్తించారు.

మనం 'గాన్ విత్ ది విండ్' మాదిరి సినిమాలను చూసి అమెరికాలోని నీగ్రోలు స్వర్గధామంలో వున్నారని అనుకుంటాం! అలా అనుకునేలా మనదేశంలో ప్రచారం జరుగుతోంది. కాని ఈ నాటకంలో అసహ్యతకు అహంకారానికి గురికాబడి తనలాంటి కోటానుకోట్ల నల్లజాతుల దురవస్థను తెలిసే ఒక కొత్త రకమైన నీగ్రోని మనం చూస్తాం. చదువు సంధ్యలు లేక నోరు మెదపలేని అసమర్థుని కాక తన విజ్ఞానంతో తన హక్కుల రక్షణకోసం — తన జాతి హక్కులకోసం పోరాడే ఒక నవ్యపురుషుని - పాల్‌రాబ్సన్ లాంటి నీగ్రోని మనం చూస్తాం. నాటకంలో నీగ్రో యువకుని తల్లి "దేవుడు మనల్ని అణకువగా వుండాలని కోరతాడు" అని అంటే ఆ యువకుడు 'లేదు...లేదు...జాత్యహంకారానికి అణకువయే కాళ్ళిచ్చింది. యుద్ధకాలంలో, మనకు యిస్తారన్న సౌఖ్యంపై ఆశలతో గడిపాం. ఆశకి హంసపాదులోనే మనం ప్రారంభించాల్సి వుంది ఇప్పటికీ." అని అహంకృతికి నల్లజాతుల సమాధానమా యిది అన్నట్లు చెప్తాడు.

భయంకర సత్యం

ఏ బానిసత్వానికి అమెరికాలో నీగ్రో గురి అవుతున్నాడో ఆ భయంకర సత్యం అమెరికన్ నీగ్రో మరవలేడు. అదే జినీరివా మాటలలో వ్యక్తమవుతుంది. "నాకప్పుడు పదమూడేళ్ళు. ఎవరూ చూడలేదు చివరకు మిత్రమండలివారు కూడా. నేనే చూశాను. నా కళ్ళతో ఆ నది ఒడ్డున చెట్ల తుప్పలమధ్య నేనే చూశాను. ఒక గుంపుగా ఆ వ్యక్తిని చితకగొట్టి చెట్టుకి వ్రేలాడగట్టి చంపారు. చంపటం కాదు చిత్రవధ

(మిగతా 4వ పేజీలో)



ప్రపంచ ప్రఖ్యాత గాయకుడు, నటుడు:
పాల్ రాబ్సన్
ఒథెల్లో నాటకంలో

Edited by S. V. NARASAIAH - Printed & Published by N. V. Narayana from Navayuga office, Main Road, Kottapet, Guntur, and Printed at Abhyudaya Press, Bezwada.